


**ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక**

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపర్ పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

కర్నూలు, డోన్, ఆత్మకూరు, కల్లూరు - 99854 09260
కర్నూలు, కోడుమూరు, నందికొట్కూరు - 9985411379
ఆదోని, ఆలూరు, పత్తికొండ, ఎమ్మిగనూరు - 9985171793
నంద్యాల, పాణ్యం, ఆళ్ళగడ్డ, బనగానపల్లె - 9985411377



జలహారతి ఇస్తున్న సీఎం చంద్రబాబు





మూడు పంపుల ద్వారా విడుదలవుతున్న నీరు



# ప్రతి ఎకరాకూ నీరు

- సీమను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా
- హంద్రీ-నీవా ద్వారా సాగు, తాగు నీరు
- కర్నూలులో హైకోర్ట్ బెంచ్ ఏర్పాటు
- మల్యాల నుంచి హంద్రీ-నీవాకు నీటిని విడుదల చేసిన సీఎం చంద్రబాబు

నంద్యాల, జూలై 17(ఆంధ్రజ్యోతి): కృష్ణా జలాలతో రాయలసీమలోని ప్రతి ఎకరాకు నీళ్లివ్వడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శ్రీశైల మల్లన్న నీళ్లను.. తిరుపతి వెంకన్న వరకు తీసుకెళ్తామన్నారు. గురువారం నంద్యాల జిల్లా నందికొట్కూరు పర్యటనలో ఆయన ముందుగా మల్యాల పంపింగ్ స్టేషన్ వద్ద వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు చేసి కృష్ణమ్మకు జలహారతి ఇచ్చారు. ఆ తర్వాత మూడు మోటర్లను ఆన్‌చేసి నీరు వదిలారు. అనంతరం నందికొట్కూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ సీమ పరిధిలోని ఉమ్మడి కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. హార్టికల్చర్ పంటలను మరింత పెంచి రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టిపెట్టేలా చూస్తామన్నారు. రైతులకు అండగా ఉండేలా పలు సంక్షేమ పథకాలను అమలుచేస్తామన్నారు. పారిశ్రామికంగా సీమలోని నాలుగు జిల్లాలను విడుతల వారిగా అభివృద్ధి చేస్తామన్నారు. ప్రధానంగా హంద్రీనీవా ద్వారా నీరు 600కిలోమీటర్లు ప్రవహించి చిత్తూరు జిల్లా కుప్పం వరకు వెళ్తాయన్నారు. హంద్రీ నీవా నీటితో రాయలసీమలోని 6లక్షల ఎకరాలకు సాగునీరు.. 33 లక్షల మందికి తాగునీరు అందిస్తున్నామన్నారు. రాయలసీమలోని ప్రతి ఎకరాకు నీరు ఇచ్చి కనీసం రెండు పంటలను వేసుకునే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

మిగతా 6వ పేజీలో



రైతులతో చంద్రబాబు



ముఖ్యమంత్రికి సన్మానం



స్విచ్ ఆన్ చేసి నీటిని విడుదల చేస్తున్న సీఎం



ప్రాజెక్టు నమూనా పరిశీలన



అధికారులతో సీఎం



నీటిని పరిశీలిస్తూ..

## ఉరుకుంద హుండీ ఆదాయం రూ.1.12 కోట్లు



హుండీ ఆదాయం లెక్కింపులో పాల్గొన్న సిబ్బంది

కౌతాళం, జూలై 17(ఆంధ్రజ్యోతి): మండలంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థానంలో స్వామి వారికి భక్తులు సమర్పించిన కానుకలను దేవస్థానపు కాలక్షేపపు మండపంలో గురువారం హుండీ లెక్కింపును ఆలయ డిప్యూటీ కమిషనర్, ఈవో విజయరాజు ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు నెలలుగా భక్తులు స్వామివారికి సమర్పించిన కానుకలను లెక్కించగా నగదు రూపంలో రూ.1,12,02,820, బంగారం 68 గ్రాములు, 800మిల్లీ గ్రాములు, వెండి 13.720 కిలోల వచ్చినట్లు తెలిపారు. హుండీ పర్యవేక్షణ అధికారి వెంకటేష్, ఆదోని గ్రూపు ఆలయ పర్యవేక్షకులు, ఆలయ అధికారులు మల్లికార్జున, వెంక టేశ్వరరావు, దేవాలయపు ఉప ప్రధాన అర్చకులు మహదేవప్ప, అర్చకులు నాగరాజుస్వామి, శివన్నస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రాలయానికి పోటెత్తిన భక్తులు

- ప్రత్యేక క్యూలైన్లు, ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు



మఠం ప్రాంగణంలో రద్దీగా ఉన్న భక్తులు

మంత్రాలయం, జూలై 17(ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన మంత్రాలయానికి భక్తులు పోటెత్తారు. రాఘవేంద్రస్వామికి ఇష్టమైన గురువారం శుభదినం కావటంతో దక్షిణాది రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. మఠం ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది. ఉదయం నుంచి రాత్రి వరకు భక్తుల సంఖ్య పెరుగుతూ వచ్చింది. అన్నపూర్ణ భోజనశాల, మహా ముఖద్వారం, మధ్వమార్గ్ కారిడార్, ప్రధాన రహదారులు, రాఘవేంద్ర సర్కిల్, తుంగభద్ర నదితీరంలో భక్తుల సందడి నెలకొంది. తుంగభద్ర నదీతీరంలో షవర్ల వద్ద భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకొని రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. మఠం మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు, సీఐ రామాంజులు, ఎస్ఐ శివాంజల్, పోలీసులు, సెక్యూరిటీ ఆధ్వర్యంలో శ్రీమఠం ప్రాంగణంలో ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటుచేశారు. ప్రసాదాల కొరత రాకుండా ఏఏవో మాధవశెట్టి, మఠం మేనేజర్లు వెంకటేష్ జోషి, సురేష్ కోణాపూర్ ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు.

## స్మార్ట్ మీటర్లను తక్షణమే తొలగించాలి

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్



మాట్లాడుతున్న ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి

కర్నూలు న్యూసిటీ, జూలై 17(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో స్మార్ట్ మీటర్లను తక్షణమే తొలగించాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. గురువారం కేకే భవన్‌లో విద్యుత్ భారాలపై ప్రజావేదిక ఆధ్వర్యంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు పీఎస్ రాధాక్రిష్ణ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఏపీ రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ప్ర భాకర్ రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మునెప్ప హాజరై స్మార్ట్ మీటర్ల వల్ల పేద, మధ్య తరగతి ప్రజల ఇబ్బందులను వివరించారు. ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం ప్రభుత్వం ప్రజలపై వేసి అదనపు విద్యుత్ భారాలు రూ.15526 కోట్లు రద్దుచేయాలన్నారు. ఆదానీ కంపెనీతో జరిగిన సెకీ ఒప్పందా లను రద్దుచేయాలన్నారు. కూటమి ప్రభుత్వం వాగ్దానం చేసినట్లుగా విద్యుత్ చార్జీలు తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీఐటీ యూ జిల్లా కార్యదర్శి ఎండి. అంజిబాబు, ఐద్వా జిల్లా కార్యదర్శి అలివేలు, ఏఐటీయూసీ నగర కార్యదర్శి చంద్రశేఖర్, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయ కులు తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

### రేపు పాలిటెక్నిక్ ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు

కర్నూలు ఎడ్యుకేషన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): కర్నూలు, నంద్యాల జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాల కోసం ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్సు, బ్రిడ్జి కోర్సు పూర్తి చేసిన విద్యార్థులతో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కర్నూలు బి.తాండ్రపాడు ప్రభుత్వ పాలిటెక్నిక్ ఫర్ మైనార్టీ ప్రిన్సిపాల్ వీసీహెచ్ శ్రీనివాస్ ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఒరిజినల్స్ సర్టిఫికెట్లు తీసుకుని శనివారం ఉదయం 10 గంటలకు హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9912342098 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

### ఏఎస్పీ పదోన్నతి జాబితాలో కర్నూలు డీఎస్పీలు

కర్నూలు క్రైం, జూలై 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం డీఎస్పీలకు అడిషనల్ ఎస్పీ(ఏఎస్పీ)లుగా పదోన్నతి కల్పించేందుకు కసరత్తు ప్రారంభించింది. ఈమేరకు 61 మంది డీఎస్పీల జాబితాను సిద్ధం చేసింది. ఈ డీఎస్పీలపై ఉన్న చార్జెస్, పనిష్మెంట్లు, ఎంక్వైరీలు, క్రమ శిక్షణా చర్యలు ఇతర కేసుల వివరాలను పంపాలని సంబంధిత విభాగాల ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీచేసింది. ఈ నేపథ్యంలో కర్నూలు జిల్లాకు చెందిన ఇద్దరు డీఎస్పీలు ఈ పదోన్నతుల జాబితాలో ఉన్నారు. కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్, ఏసీబీ డీఎస్పీ సోమన్న ఉన్నారు.

## స్టాండింగ్ కమిటీ ఎన్నికల షెడ్యూల్ విడుదల




- 18 నుంచి 24వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ
- 28 వరకు ఉప సంహరణకు గడువు
- ఆగస్టు 1న ఎన్నికలు
- నగరపాలక సంస్థ కమిషనర్ విశ్వనాథ్

కర్నూలు న్యూసిటీ, జూలై 17(ఆంధ్రజ్యోతి): నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ సభ్యుల ఎన్నికకు సంబంధించి కమిషనర్ పి. విశ్వనాథ్ గురువారం షెడ్యూల్ విడుదల చేశారు. 18వ తేదీ నుంచి 24వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు కార్యాలయంలో నామినేషన్లను స్వీకరణ ఉంటుంది. అదేరోజు సాయంత్రం స్వీకరించిన వారి పేర్లను నోటీసు బోర్డులో ఏర్పాటు చేస్తారు. 25న పరిశీలన అనంతరం ఎన్నికల్లో ఉండే అభ్యర్థుల జాబితా ప్రచురణ చేయనున్నారు. 28న వరకు ఉపసంహరణకు గడువు ఉంటుంది. ఆగస్టు 1న కొత్త కౌన్సిల్ హాలులో ఎన్నికలు జరగనున్నాయి. గెలుపొందిన అభ్యర్థులను ప్రకటిస్తారు. ప్రస్తుతం పాలకవర్గం ఏర్పడి నాలుగుసార్లు ఎన్నికలు జరిగాయి. ఇది చివరిగా జరిగే ఎన్నికలు కావడం విశేషం. ప్రస్తుతం సభ్యులుగా ఉన్న ఐదు మంది విక్రమసింహారెడ్డి (40 వార్డు), క్రాంతికుమార్ (12వ వార్డు)జుబేర్ అహ్మద్ (7వ వార్డు) చిట్టెమ్మ మిద్దె(31వ వార్డు) యూనుస్ బాషా(10వ వార్డు) పదవీకాలం ఈ నెల 31తో ముగియనుంది. స్థాయి సంఘానికి మేయర్ చైర్మన్‌గా వ్యవహరిస్తారు.

### సమస్యల పరిష్కారానికి కృషి

ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు

నంద్యాల రూరల్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): తపాలా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండలంలోని చాబోలు గ్రామంలోని ఏఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో తపాలా ఉద్యోగుల 14వ ద్వైవార్షిక మహాసభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎనిమిదో వేతన కమిటీలో జీడీఎస్‌లను చేర్చడంపై చర్చించారు. ప్రభుత్వం చర్చించి తపాలా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర డివిజన్ అధ్యక్షుడిగా కృష్ణయ్య, రాష్ట్ర కార్యదర్శిగా మద్దిరెడ్డి, కోశాధికారి నారాయణ, రాష్ట్ర మహిళా కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

## రాతి సమాధులను పరిరక్షించుకోవాలి

- ట్రైనింగ్ రిటైర్డు లైఫ్ మెంబర్ ఆఫ్ ఏపీ హిస్టరీ కాంగ్రెస్ ఇన్‌స్పెక్టర్ జీఎస్. రామయ్య శర్మ

కోసిగి, జూలై 17 (ఆంధ్రజ్యోతి): తిమ్మప్పకొండలో ఉన్న పూర్వకాలం నాటి రాతి సమాధులను స్థానికులు పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ట్రైనింగ్ రిటైర్డు లైఫ్ మెంబర్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ ఇన్‌స్పెక్టర్ జీఎస్ రామయ్య శర్మ పేర్కొన్నారు. గురువారం శిలాయుగం నాటి రాతి సమాధులను స్థానికులతో కలిసి పరిశీలించారు. సుమారు ఈకొండపై 200కు పైగా రాతి సమాధులు ఉన్నాయని, స్థానికులు, గొర్రెల కాపరులకు తెలియనితనంతో వాటిని ధ్వసం చేయడం చాలా బాధాకరమన్నారు. ఇలాంటివి కడప జిల్లా రాయచోటిలో కూడా ఉన్నట్లు గుర్తించామన్నారు. కోసిగి తిమ్మప్ప కొండలో కూడా క్రీస్తు పూర్వం నాటి ఆనవాళ్లు ఉన్నాయని, సుమారు వెయ్యి ఏళ్ల క్రితంగా ఇవి ఉండవచ్చని భావించారు.



కోసిగి తిమ్మప్పకొండలో రాతి సమాధులను పరిశీలిస్తున్న డా. జీఎస్ రామయ్య శర్మ

## పండ్ల తోటలపై దృష్టి సారించండి

సీనియర్ శాస్త్రవేత్త రాగూర్ నాయక్



మాట్లాడుతున్న సీనియర్ శాస్త్రవేత్త రాగూర్ నాయక్

కర్నూలు అగ్రికల్చర్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): రైతులు పండ్ల తోటల సాగుపై దృష్టి సారించాలని సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ రాగూర్‌నాయక్ పేర్కొన్నారు. గురువారం కర్నూలు నగరంలోని ఉద్యాన భవన్‌లో జిల్లా రైతులకు ఉల్లి, పసుపు, మిరప పంటలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సును ఉద్యానశాఖ జిల్లా అధికారి రామాంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథులుగా మహానంది పరిశోధన కేంద్రం నుంచి సీనియర్ శాస్త్రవేత్తలు డా.రాగూర్ నాయక్, డా.ఎస్.కిషోర్ కుమార్ హాజరయ్యారు. రాగూర్ నాయక్ మాట్లాడుతూ ఉల్లి, మిరప పంటల్లో ప్రస్తుత పరిస్థితుల్లో తీసుకోవాల్సిన నీటి ఎరువులు, పురుగులు, తెగుళ్ల యాజమాన్య పద్ధతులపై రైతులకు సూచనలు ఇచ్చారు. కిషోర్‌కుమార్ వ ట్లాడుతూ ఉల్లి, మిరప, పసుపు పంటల్లో నులి పురుగుల నివారణకు తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు. శాస్త్రవేత్త శరవణ్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఉల్లి పంట ఎక్కువగా సాగవుతుందని, రాష్ట్రంలోనే ఉమ్మడి జిల్లా మొదటిస్థానంలో ఉందని, రైతులు ఎక్కువ రోజులు మన్నిక వచ్చే ఉల్లి విత్తన రకాలను వాడాలని వివరించారు. ఉద్యాన శాఖ జిల్లా అధికారి రామాంజనేయులు మాట్లాడుతూ రైతులు మార్కెట్లో డిమాండ్‌లో ఉన్న పంటలను సాగు చేసి లాభాల బాట పట్టాలని, శాస్త్రవేత్తలు సూచించిన సలహాలు, సూచనలు పాటించి అధిక దిగుబడులు సాధించాలన్నారు.

**మార్కెట్ పాలనాధీశులు**

- వ్యవసాయ మార్కెట్ యార్డులకు చైర్మన్లు ఎంపిక

7

**మరణించాడు.. ప్రాణదాత అయ్యాడు..!**

- యువకుడు బ్రెయిన్ డెడ్
- నలుగురికి అవయవదానం
- తల్లిదండ్రులను అభినందించిన వైద్యులు

(దేవదాయ-ధర్మదాయ శాఖ)

**శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానం (మూలమఠము)**

నంద్యాల గ్రామం, నంద్యాల మండలం, నంద్యాల జిల్లా.

**కళ్యాణ మండపం లైసెన్స్ హక్కునకు ఇ-టెండర్-కమ్-సీల్డ్ టెండర్-కమ్- బహిరంగ వేలం ప్రకటన**

నంద్యాల జిల్లా, నంద్యాల మండలం, నంద్యాల గ్రామంలో వేంచేసియున్న శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానమునకు నంద్యాల మండలం, నంద్యాల గ్రామం నందు గల ఈ క్రింది షెడ్యూల్ దాఖలా కళ్యాణ మండపం 3 సంవత్సరముల కాలపరిమితికి లైసెన్సు నిమిత్తం సదరు దేవస్థానము ప్రాంగణము వద్ద తేది : 29-07-2025, ఉదయం గం. 11.00 లకు లైసెన్సు హక్కునకు ఇ-టెండరు మరియు సీల్డు టెండరు (కం) బహిరంగ వేలం శ్రీయుత జిల్లా దేవదాయ శాఖ అధికారి, దేవదాయ ధర్మదాయ శాఖ, నంద్యాల వారి పర్యవేక్షణలో నిర్వహించబడును.

షెడ్యూల్

| వ. నెం. | గ్రామం & మండలం పేరు | వివరములు | విస్తీర్ణం అడుగులలో | ధరావత్తు రూ. | పాట జరుగు ప్రదేశం. తేది | లైసెన్స్ పరిమితి |
|---|---|---|---|---|---|---|
| 1. | నంద్యాల | కళ్యాణ మండపం(ఏ.సి) | కళ్యాణ మండపం సైజు -100x70 డైనింగ్ హాల్ సైజు - 100x32 వసతి గదులు - 8 గదులు | 100000/- | శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానము (మూలమఠము), నంద్యాల గ్రామం & మండలం. | 3 సంవత్సరాలు |

ఆసక్తిగలవారు పైన పేర్కొన్న షెడ్యూల్ దాఖల కళ్యాణమండపం లైసెన్సు పాటలో పాల్గొనవచ్చును. ఇ-టెండర్ వివరములకు https://tender.apeprocurement.gov.in / Tender ID 829661 నందు చూడవచ్చును. మరియు సీల్డు టెండరు వేయువారు టెండరు ఫారమునకు ఆలయ కార్యాలయము నందు సంప్రదించగలరు. మిగిలిన వివరములు దేవస్థాన కార్యాలయము నందు గానీ మరియు ఈ.ఓ. సెల్ నెం: 9441137443 ని సంప్రదించగలరు.

తేది: 18-07-2025 ఇట్లు సం/- జి.వేణునాథరెడ్డి, కార్యనిర్వహణాధికారి



# రుణం తీర్చుకుంటా

- సీఎం చంద్రబాబు
- నందికొట్కూరు అభివృద్ధికి హామీ

నందికొట్కూరు నియోజకవర్గంలో 20 ఏళ్లుగా గెలవని టీడీపీని గెలిపించిన ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకుంటానని, ఆ బాధ్యత తనపై ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజావేదిక కార్యక్రమంలో మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎన్నో ఏళ్లుగా గెలుపెరగని టీడీపీని ఈసారి నమ్మి ప్రజలు అధికారం ఇచ్చారన్నారు. అలాంటి నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోడానికి తాను సిద్ధంగా ఉన్నానని, ఆ దిశగా ఇక్కడున్న ఎంపీ, ఎమ్మెల్యే కూడా పని చేయాలని అన్నారు. మల్యాల పర్యటన సందర్భంగా నందికొట్కూరు నియోజకవర్గంపై సీఎం హామీల జల్లు కురిపించారు.

- మిడ్తూరు మండలం కలమందలపాడు వద్ద మిడ్తూరు ఎత్తిపోతల పథకం ఏర్పాటుకు అతి త్వరలోనే అనుమతులు మంజూరు చేస్తామన్నారు. హంద్రీనీవా కాలువ 19వ కిలోమీటరు వద్ద రూ.60 కోట్లతో ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి 6 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు.
- నందికొట్కూరు మండలంలో మోడల్ ఏర్పాటు చేస్తామన్నారు.
- ప్రస్తుతం 30 పడకలు ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేస్తామన్నారు.
- అలగనూరు రిజర్వాయర్ మరమ్మతులకు రూ.36 కోట్లు మంజూరు చేసి పనులు పూర్తి చేస్తామన్నారు.
- 98 జీవో బాధితులకు కూడా న్యాయం చేస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.

## కృష్ణమ్మకు జలహారతి

### హంద్రీ-నీవాకు నీరు విడుదల చేసిన సీఎం చంద్రబాబు

నందికొట్కూరు, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హంద్రీ-నీవా కాలువకు నీరు విడుదల చేస్తూ జలహారతి సమర్పించారు. గురువారం నందికొట్కూరు మండలం మల్యాల గ్రామం వద్ద శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి మల్యాల ఎత్తిపోతల పథకం ద్వారా హెచ్.ఎన్.ఎస్.ఎస్ కాలువకు నీరు విడుదల చేశారు. అక్కడ ఇరిగేషన్ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీని పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి సీమ జిల్లాలకు వివిధ కాల్వలకు, రిజర్వాయర్లకు విడుదల చేసిన నీటిని సక్రమంగా వినియోగించుకునేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అధికారులకు బాబు సూచించారు. ఇరిగేషన్ శాఖ అంటే ప్రాజెక్టులు, కాల్వలే కాకుండా, భూగర్భ జలాల వినియోగం వంటివి కూడా చూసుకోవాలన్నారు. తిరుపతి వద్ద గాలేరు-నగరి, హంద్రీ-నీవా, సోమశిల- స్వర్ణముఖి కలిసేలా ప్రణాళికలు చేసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. మల్యాల పంపింగ్ స్టేషన్ వద్ద పూజలు నిర్వహించి బటన్ నొక్కి మూడు పంపుల ద్వారా నీరు విడుదల చేశారు. అనంతరం హంద్రీనీవా కాలువ వద్దకు చేరి వేదమంత్రాల నడుమ కృష్ణమ్మకు పట్టువస్త్రాలు సమర్పించి జలహారతి ఇచ్చారు. చంద్రబాబు వెంట మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్, బీసీ జనార్దన్‌రెడ్డి, ఎన్ఎండీ ఫరూక్, నంద్యాల ఎంపీ డా. బైరెడ్డి శబరి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, నందికొట్కూరు ఎమ్మెల్యేలు గిత్తా జయసూర్య, బుడ్డా రాజశేఖరరెడ్డి, గుమ్మనూరు జయరాం, గౌరు చరితారెడ్డి, అఖిలప్రియ, మాజీ ఎమ్మెల్యేలు భూమా బ్రహ్మానందరెడ్డి, కోట్ల సుజాతమ్మ, కలెక్టర్ రాజకుమారి, ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా, మాండ్ర శివానందరెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్, డీసీఎంస్ నాగేశ్వరరావు యాదవ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు, రెవెన్యూ, పోలీసు అధికారులు తదితరులు ఉన్నారు.

- రైతుల ఘనస్వాగం: మల్యాల ఎత్తిపోతల పథకం వద్దకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రైతులు మల్యాల సర్పంచ్ ఉమాదేవి, మాజీ సర్పంచ్ గూడ్‌సాహెబ్ తదితరులు పూలమాల వేసి ఘనస్వాగతం పలికారు.

## సీఎం పర్యటన సాగిందిలా..

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నందికొట్కూరు పర్యటన విజయవంతంగా ముగిసింది. గురువారం మధ్యాహ్నం 12.59 గంటలకు ఓర్వకల్లు విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో అల్లూరు గ్రామానికి బయలుదేరి 1.08 గంటలకు అల్లూరు గ్రామంలోని ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకున్నారు.

- అక్కడ మంత్రులు, ఎమ్మెల్యే, అధికారులు సీఎంకు ఘన స్వాగతం పలికారు.
- 1.25 గంటలకు అల్లూరు నుంచి బయలుదేరి 1.40 గంటలకు మల్యాల పంపింగ్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు. మంగళవాయిద్యాలు, వేదమంత్రాలతో పండితులు ఆహ్వానం పలికారు.
- 1.53 గంటలకు పూజలు చేసి బటన్ నొక్కి మల్యాల ఎత్తిపోతల పథకం ద్వారా హెచ్.ఎన్.ఎస్.ఎస్.కు నీటిని విడుదల చేశారు.
- 2.04 గంటలకు హంద్రీనీవా వద్ద ముఖ్యమంత్రి జలహారతి ఇచ్చారు.
- .2.10 వరకు సీఎంకు ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే గిత్తా జయసూర్య రైతులను పరిచయం చేశారు.
- 2.11 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి 2.25కు మల్యాల క్రాస్ వద్ద ఏర్పాటు చేసిన ప్రజావేదిక వద్దకు చేరుకున్నారు.
- 2.14 గంటలకు సభ ప్రారంభమైంది.
- 2.52 గంటలకు సీఎం ప్రసంగం ప్రారంభించి 3.56 గంటలకు ముగించారు.
- 4 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి 4.05 గంటలకు అల్లూరు వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకున్నారు.
- 4.36 గంటలకు నందికొట్కూరు మల్యాల గ్రామంలో సీఎం పర్యటను ముగించుకొని ఓర్వకల్లు విమానాశ్రయానికి హెలికాప్టర్ ద్వారా బయలుదేరి వెళ్లారు.

### జూలైలోనే నీరు విడుదల : ఎమ్మెల్యే గిత్తా జయసూర్య



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ఎప్పుడూ లేని విధంగా జూలై నెలలోనే హంద్రీనీవా సుజల స్రవంతి ఎత్తిపోతల పథకం ద్వారా నీరు విడుదలైంది. నందికొట్కూరు నియోజకవర్గ చరిత్రలో ఈ రోజు నిలిచిపోతుంది. ఆసియాలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకమైన హెచ్.ఎన్.ఎస్.ఎస్ ప్రాజెక్టుకు నీరు విడుదల చేసి రాయలసీమకు నీళ్లివ్వడం సంతోషించదగ్గ విషయం. నియోజకవర్గ ప్రజల కలగా ఉన్న మిడ్తూరు ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేయాలి. పట్టణంలోని 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలి. బేడ బుడగజంగాలకు కుల ధృవీకరణ పత్రాన్ని అందజేయాలి.

### రాయలసీమ రైతు బిడ్డ చంద్రబాబు నాయుడు: నంద్యాల ఎంపీ డా. బైరెడ్డి శబరి



రైతులకు సాగునీరు అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమ రైతుబిడ్డ. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులను పక్కనపెట్టి రైతులను నట్టేట ముంచింది. కూటమి ప్రభుత్వం రూ.3,890 కోట్లతో వంద రోజుల్లో హంద్రీనీవా విస్తరణ పనులు పూర్తి చేసింది. ఇది సీఎంకు ప్రాజెక్టులపై ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుంది. నందికొట్కూరు నియోజకవర్గంలో ఉన్న ఎత్తిపోతల పథకాలకు విద్యుత్ ట్రాన్స్‌ఫారాలు ఏర్పాటు చేయాలి. సిద్ధేశ్వరం అలుగును నిర్మించాలి.



రైతుల సమావేశంలో మాట్లాడుతున్న సీఎం నారా చంద్రబాబు నాయుడు



పాల్గొన్న రైతులు

### రాయలసీమ ద్రోహి జగన్మోహన్‌రెడ్డి: నిమ్మల రామానాయుడు, జలవనరులశాఖ మంత్రి



హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ విస్తరణ పనులు చేపడతానని రాయలసీమకు ఏ ముఖ్యమంత్రీ చేయని ద్రోహం జగన్మోహన్‌రెడ్డి చేశారు. ఆనాడు జగన్ హంద్రీనీవా విస్తరణ పనులను ప్రారంభించి మూడు నెలల్లో పూర్తి చేస్తానని 2019 ఎన్నికల ముందు హామీ ఇచ్చి ఒక్క తట్టమట్టికూడా వేయలేదు. చివరికి విద్యుత్ బిల్లులు కూడా చెల్లించలేదు. 1995లో నందమూరి తారక రామారావు హంద్రీ నీవాకు బీజం వేస్తే... చంద్రబాబు నాయుడు 3,850 క్యూసెక్కుల సామర్థ్యం గల పంపుల ద్వారా రాయలసీమలోని 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారు.

### గంట గంటకు జగన్మోహన్‌రెడ్డి దిగజారుతున్నారు : పయ్యావుల కేశవ్, ఆర్థికశాఖ మంత్రి



రోజురోజుకు ఎదిగే వ్యక్తి చంద్రబాబు నాయుడు, గంట గంటకు దిగజారిపోయే వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి. వైసీపీ గత ఐదేళ్ల కాలంలో హంద్రీ నీవా కాలువ విస్తరణ పనులకు ఒక్క తట్ట మట్టి కూడా వేయలేదు. రప్పారప్పా నరుకుతాం...రక్తపాతం, అశాంతి సృష్టిస్తాం అని వాళ్లు అంటే ... అభివృద్ధి, సాగునీరు అందించే సుపరిపాలన కోసం చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు.

# ప్రతి ఎకరాకూ నీరు

5వ పేజీ తరువాయి

వేదవతి ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి..ఆలూరు, ఆదోని, మంత్రాలయం నియోజక వర్గాలకు సాగునీరు ఇస్తామన్నారు. గోరకల్లు మరమ్మతులకు రూ.96 కోట్లు మంజూరు చేస్తామన్నారు. అలగనూరు జలాశయానికి రూ. 36 కోట్లు విడుదల చేసి పూర్తి చేస్తామన్నారు. మిట్టూరులో లిఫ్ట్ ఇరిగేషన్ కింద కలవందలపాడు, హంద్రీనీవా సుజల స్రవంతి కెనాల నుంచి 19వ కిలోమీటర్‌లో ఒక లిఫ్ట్ పెడితే 6వేల ఎకరాలకు సుభిక్షమవుతుందని స్థానిక రైతులు చెప్పారు. దీని కోసం రూ. 60 కోట్లు విడుదల చేస్తామన్నారు. నియోజకవర్గంలో ఒక మోడల్ స్కూల్, ఆస్పత్రి పడకలను పెంచుతామని ప్రజలకు వరాల జల్లు కురిపించారు. 98జీవో ప్రకారం బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా కర్నూలు జిల్లాలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామన్నారు. రాయలసీమకు నీళ్లిచ్చానన్న సంతృప్తి జీవితంలో ఎప్పటికీ మరవలేనన్నారు. త్వరలోనే హంద్రీనీవా ఫేజ్-2 పనులు పూర్తి చేసి సత్యసాయి జిల్లాలోని మారాల, గొల్లపల్లి, చెర్లోపల్లి, అన్నమయ్య జిల్లాలోని శ్రీనివాసపురం, అడివిపల్లి రిజర్వాయర్లు నింపుతామన్నారు. సుపరిపాలనతో తొలి అడుగు వేశామన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజలు అద్భుత విజయం అందించారన్నారు. ఇచ్చిన హామీల పరంగా.. ఒకటో తేదినే పింఛన్ అందజేస్తున్నామన్నారు. తల్లికి వందనం అందరికి వర్తింప చేస్తున్నామన్నారు. 207 అన్న క్యాంటీన్‌లు పెట్టి పేద ప్రజల కడుపు నింపుతున్నామన్నారు. అన్నదాత సుఖీభవ కూడా త్వరలోనే అందజేస్తామన్నారు. రాయలసీమను రతనాల సీమ మార్చడంతో పాటు రాష్ట్రానికే మణిహారంగా సీమను తయారు చేస్తామని హామీ ఇచ్చారు. హంద్రీ నీవా నుంచి చిత్తూరుకు నీరు తీసుకెళ్లి ఎన్టీఆర్ కలను టీడీపీ నెరవేర్చిందన్నారు. కర్నూలు జిల్లాలోని కృష్ణగిరి, పత్తికొండ, అనంతపురం జీడీపల్లి రిజర్వాయర్లను త్వరలోనే నింపుతామన్నారు.

### కాలువల్లో కృష్ణమ్మ పరవళ్లు..

సీఎం చంద్రబాబు చేతులు మీదుగా నీటిని విడుదల చేయడంతో సీమలోని కూటమి శ్రేణులతో పాటు రైతుల్లో సంతోషం రెట్టింపైంది. ఇదే క్రమంలో హంద్రీ నీవా కాలువల్లో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. తరలివచ్చిన టీడీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పలు సాగునీటి సంఘాలు, రైతులు తదితర వారితో నందికొట్కూరు కిక్కిరిసిపోయింది.



జలానికి పూజలు చేసి నమస్కరిస్తున్న చేస్తున్న సీఎం చంద్రబాబు

# సీమకు ద్రోహం చేసిన జగన్

- ఐదేళ్లలో హంద్రీనీవా విస్తరణకు గంపెడు మట్టి తీయని వైసీపీ ప్రభుత్వం
- గుండ్రేవులపై తెలంగాణతో చర్చిస్తాం
- కర్ణాటక, తెలంగాణ ప్రభుత్వాలకు లేఖలు రాశాం
- జిల్లా ఇన్‌చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు
- సీమ ప్రాజెక్టులపై ఇంజనీర్లతో సమీక్ష

కర్నూలు, జూలై 17 (ఆంధ్రజ్యోతి): వైసీపీ హయాంలో నాటి సీఎం జగన్ సాగునీటి ప్రాజెక్టులు అటకెక్కించి రాయలసీమకు తీరని ద్రోహం చేశారని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. గురువారం హంద్రీ నీవా కాలువకు సీఎం చంద్రబాబు కృష్ణాజలాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి కర్నూలుకు వచ్చిన మంత్రి నిమ్మల స్థానిక ప్రభుత్వ అతిథిగృహంలో రాయలసీమ ప్రాజెక్టులపై ఇంజనీర్లతో సమీక్షించారు. కలెక్టరు పి. రంజిత్‌బాషా, ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యేలు బొగ్గుల దస్తగిరి, కేఈ శ్యాంబాబు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డితో జిల్లా అభివృద్ధిపై చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతం కరువు, వలసలు నివారణకు గుండ్రేవుల, వేదావతి, ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణం కోసం కూటమి ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు. గుండ్రేవుల జలాశయం నిర్మాణం విషయంలో అంతర్రాష్ట్ర సమస్యలు ఉన్న మాట నిజమేనన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంపై కర్ణాటక, తెలంగాణ ప్రభుత్వాలకు లేఖలు రాశామని పేర్కొన్నారు. ఆ రాష్ట్రాల నుంచి సమాధానం రాలేదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వంతో చర్చించి సానకూల నిర్ణయం తీసుకొని గుండ్రేవుల నిర్మాణంపై ముందుకు వెళ్తామని తెలిపారు. హంద్రీనీవా ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన పత్తికొండ(పందికోన) జలాశయం కుడి, ఎడమ కాలువలు, డిస్ట్రిబ్యూటరీలు, పిల్ల కాలువలు అసంపూర్తిగా ఉన్న విషయం, రూ.210 కోట్లతో పంపిన ప్రతిపాదన ఫైలు తన వద్దకు రాలేదని తెలిపారు. ఇంజనీర్లతో చర్చించి ఆ ఫైలు తెప్పించుకోవడంతో పాటు తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కాలువలు పూర్తి చేస్తే పత్తికొండ, ఆలూరు నియోజకవర్గాల్లో 65 వేల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉంది.



కర్నూలు ప్రభుత్వ అతిథి గృహంలో కలెక్టరు, సీఈలు, ఇంజనీర్లతో సమీక్షిస్తున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు

### ఐదేళ్లలో సాగునీటి ప్రాజెక్టులు..

వైసీపీ హయాలో ఐదేళ్లలో సాగునీటి ప్రాజెక్టులను భ్రష్టు పట్టించారని మంత్రి నిమ్మల ఆరోపించారు. గత టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు హంద్రీనీవా కాల్వ విస్తరణ చేపట్టారని, ఆ తరువాత వచ్చిన జగన్ 2020 ఆఖరిలోగా విస్తరణ పూర్తి చేస్తానని ప్రగల్భాలు పలికి గంపెడు మట్టి తీయలేదు.. అరబస్తా సిమెంట్ వేయలేదని అన్నారు. జగన్ సీమకు ద్రోహం చేస్తే.. మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చాక సీఎం చంద్రబాబు 120 రోజుల్లో 400.500 కి.మీలు హంద్రీనీవా కాలువ, కుప్పం, పుంగనూరు బ్రాంచి కాలువలు విస్తరణ, లైనింగ్ పనులు చేసి రికార్డు సృష్టించారని తెలిపారు. జగన్ విద్యుత్ బిల్లులు కూడా చెల్లించలేదని, రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.18వేల కోట్లు బిల్లులు పెండింగులో పెట్టారని అన్నారు. 2028 డిసెంబరు ఆఖరిలోగా పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామన్నారు. పోలవరం - బనకచర్ల ప్రాజెక్టు కరువుసీమ రాయలసీమకు జీవనాడి అవుతుందని, గోదావరి జలాలు తెచ్చి ఆప్రాంతాన్ని పచ్చని పైరుగా మార్చేందుకు చంద్రబాబు భగీరథుడిలా కృషి చేస్తుంటే, జగన్ అడ్డుకునే కుట్రలకు తెర తీశారని ఆరోపించారు.

### కాలువలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

జలాశయాలు నిండి గేట్లు ఎత్తడంతో పాటు కాలువలకు నీటిని విడుదల చేస్తున్నామని, కాలువల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి నిమ్మల రామానా యుడు సూచించారు. హంద్రీనీవా ప్రాజెక్టు సీఈ నాగరాజు, ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రాజెక్ట్ సీఈ కబీర్‌బాషా, ఎస్ఈ బాలచంద్రారెడ్డి సమీక్షలో పాల్గొన్నారు. తక్కువ ఖర్చు, ఎక్కువ ప్రయోజనాలు ఇచ్చే ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి సూచించారు. జిల్లాలో వేదావతి, ఆర్డీఎస్ కుడి కాలువ ప్రాజెక్టులతో పాటు పత్తికొండ జలాశయం కుడి, ఎడమ కాలువల అసంపూర్తి పనులు పూర్తి చేయాల్సి ఉందని సీఈలు మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. అంతర్రాష్ట్ర సమస్య లేని వేదావతి ప్రాజెక్టు తొలి ప్రాధాన్యతగా పనులు వేగం పెంచాలన్నారు. ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి గుండ్రేవులపై మంత్రికి వినతి పత్రం ఇచ్చారు. అలాగే.. నందికొట్కూరు మండలం మల్యాల లిఫ్ట్ వద్ద ప్రత్యేక బస్సులో సీఎం చంద్రబాబును కలసి ఈ ప్రాజెక్టులపై ఇంజనీర్లతో చర్చించారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో మెనూ పాటించాలి



విద్యార్థితో మాట్లాడుతున్న శివప్రసాద్

మహానంది, జూలై 17(ఆంధ్రజ్యోతి): గిరిజన ఆశ్రమ పాఠశాలల్లోని మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలని గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారి శివప్రసాద్ ఆదేశించారు. గురువారం మహానంది సమీపంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. తరగతి గదుల్లో విద్యాబోధనను, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీ లించారు. సీజనల్ వ్యాధుల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రధానోపాధ్యాయుడు సత్యాలుకు సూచనలు ఇచ్చారు. ఇటీవల బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులకు విద్యాబోధనకు సంబంధించిన అంశాలపై అవ గాహన కల్పించారు. ఆయన వెంట స్థానిక సిబ్బంది ఉన్నారు.

### శ్రీమఠానికి బియ్యం విరాళం

మంత్రాలయం, జూలై 17(ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠానికి బెంగళూరుకు చెందిన సుధా మంజునాథ్, సుధీంద్ర 50 కేజీలు గల 100 బస్తాల బియ్యాన్ని విరాళం ఇచ్చినట్లు మఠం ఏఏవో మాధవశెట్టి, మేనేజర్లు ఎస్కే శ్రీనివాసరావు, వెంకటేష్ జోషి, సురేష్ కోణాపూర్ తెలిపారు. గురువారం కుటుంబ సమేతంగా రాఘవేంద్ర స్వామిని దర్శించుకుని శ్రీమఠం అన్నదానానికి బియ్యంను విరాళం ఇచ్చినట్లు తెలిపారు. విరాళం ఇచ్చిన దాత కుటుంబానికి పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు శ్రీరాఘవేంద్ర స్వామి మెమెంటో, శేషవస్త్రం, ఫల, పుష్ప, మంత్రాక్షితలు, పరిమళ ప్రసాదం ఇచ్చి ఆశీర్వదించారు. కార్యక్రమంలో స్టోర్ ఇన్‌చార్జులు బద్రీనాథ్, నారాయణరావు, అనంతపురాణిక్, శ్రీపాధాచార్, సుజ్ఞానేంద్ర ఆచార్‌లు పాల్గొన్నారు.

## డ్రోన్ కెమెరాతో నిఘా

- ఇద్దరు మద్యం ప్రియులపై కేసు నమోదు



డ్రోన్‌తో చిత్రీకరించిన ప్రాంతం

**రుద్రవరం, జూలై 17 (ఆంధ్రజ్యోతి):** రుద్రవరం పోలీసుస్టేషన్ పరిసర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టినట్లు ఎస్‌ఐ మహ్మద్‌రఫి తెలిపారు. గురువారం రుద్రవరం పరిసర ప్రాంతాల్లో క్యూఆర్‌టీ ఆధ్వర్యంలో డ్రోన్ కెమెరాతో పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఓపెన్‌గా మద్యం సేవిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేశామన్నారు.

## విషాహారంతో 32 కోళ్లు మృతి



మృతిచెందిన కోళ్లు

**రుద్రవరం, జూలై 17 (ఆంధ్రజ్యోతి):** మండలంలోని చందలూరు గ్రామానికి చెందిన సత్యం అనే వ్యక్తి పొలం గ్రామానికి దగ్గరగా ఉంది. పొలంలో విషాహారం చల్లడంతో అది తిని గురువారం 32 కోళ్లు చనిపోయాయని బాధితులు నాగార్జున, నాగేంద్ర ఆవేదన చెందారు. ఈ ఘటనపై రుద్రవరం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్నట్లు బాధితులు తెలిపారు. కోళ్లు చనిపోవడంతో 20వేల వరకు నష్టం జరిగిందన్నారు.

## రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి

**ఆదోని, జూలై17(ఆంధ్రజ్యోతి):** ప్రమాదవశాత్తు రైలు కిందపడి ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన పట్టణ సమీపంలోని పైకొట్టాల వద్ద చోటుచేసు కున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ సాయి సర్వేశ్వరరావు తెలిపారు. వివరాలు.. ఆదోని-ఇస్వీ రైల్వేస్టేషన్ల మధ్య గురువారం గుర్తు తెలియని వ్యక్తి ప్రమాదవశాత్తు రైలు నుంచి జారి కిందపడి అక్కడికక్కడే మృతిచెందాడు. అతడి వద్ద ఎలాంటి ఆధా రాలు లభ్యం కాలేదు. చేతిపై గుజరాతి భాషలో పచ్చబొట్టు ఉందని, దానికి పిల్లన గ్రోవి సింబల్ వేసి ఉందన్నారు. గుజరాత్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి అయి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. గుర్తుతెలియని మృతదేహంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



రంగస్వామి (ఫైల్)

**దేవనకొండ, జూలై 17 (ఆంధ్రజ్యోతి):** అప్పుల బాధతో ఓరైతు పురుగు మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈఘటన మండలంలోని గుడిమిరాళ్ల గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్థులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన రైతు గువ్వల రంగస్వామి(46) తనకున్న మూడు ఎకరాల పొలం వ్యవసా యంతో పాటు గొర్రెల పెంపకం చేసేవాడు. పంటలు సరిగా పండక, గొర్రెలు సైతం వ్యాధుల బారినపడ్డాయి. దీంతో రూ.8లక్షలకు పైగా అప్పులు అయ్యాయి. కొన్ని రోజుల క్రితం హైదరాబాద్‌కు వలస వెళ్లాడు. అయినా అప్పుల తీర్చే మార్గం కనపడకపోవడంతో గురువారం తన ఇంట్లో పురుగుమందు తాగాడు. చుట్టుపక్కల వారు గమనించి చికిత్స కోసం అంబులెన్స్‌లో దేవనకొండకు తరలించారు. మార్గమధ్య లోనే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడికి భార్య హనుమంతమ్మ, ఇద్దరు కుమారులు ఉన్నారు.

## వ్యక్తి అనుమానస్పద మృతి

**మంత్రాలయం, జూలై 17(ఆంధ్రజ్యోతి):** మంత్రాలయం ఆర్టీసీ బస్టాండు సమీపంలో కర్ణాటకలోని మల్కాపురం గ్రామానికి చెందిన యంకమ్మ కొడుకు దుల్లయ్య (35) అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. ఈ సంఘటన గురువారం సాయంత్రం జరిగింది. దుల్లయ్య స్థానిక హోటల్‌లో పని చేస్తూ జీవనం సాగించేవారు. తల్లి యంకమ్మ ఫిర్యాదు మేరకు అనుమానాస్పద స్థితి మృతిపై కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమ్మితం ఎమ్మిగనూరు ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు మంత్రాలయం ఎస్‌ఐ శివాంజల్ తెలిపారు.

## మరణించాడు.. ప్రాణదాత అయ్యాడు..!

- యువకుడు బ్రెయిన్ డెడ్
- నలుగురికి అవయవదానం
- తల్లిదండ్రులను అభినందించిన వైద్యులు



నివాళి అర్పిస్తున్న ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో



తరుణ్ (ఫైల్)

**కర్నూలు హాస్పిటల్, జూలై 17 (ఆంధ్రజ్యోతి):** రోడ్డు ప్రమాదంలో మరణించిన యువకుడు అవయవదానంతో ప్రాణదాత అయ్యాడు. నంద్యాల జిల్లా పాములపాడు మండలం కొత్త బనకచర్ల చెందిన మొలక తరుణ్(21) అనంతపురం జిల్లాలో కియా మోటార్స్‌లో ఉద్యోగం చేస్తున్నారు. ఈనెల 9వ తేదీన రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డారు. 10వ తేదీన కర్నూలు గౌరిగోపాల్ హాస్పిటల్‌కు తరలించారు. 14వ తేదీన మెరుగైన చికిత్సకోసం మెడికవర్ హాస్పిటల్‌కు తీసుకువచ్చారు. వైద్యులు ఎంత ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. దీంతో ఆయువకుడిని 16వ తేదీన మెడికవర్ హాస్పిటల్ వైద్యులు బ్రెయిన్‌డెడ్‌గా ప్రకటించారు. ఈపరిస్థితుల్లో యువకుని తల్లిదండ్రులు మొలకరాజు ఈశ్వరమ్మకు అవయవదానంపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు దాతృత్వాన్ని చాటుకుని అవయవాలను దానం చేయడానికి ముందుకు వచ్చారు. కర్నూలు మెడికవర్ హాస్పిటల్‌లో జీవన్‌దాన్ ద్వారా లైసెన్సు పొందడంతో గురువారం కర్నూలు మెడికల్ కాలేజీ ఫోరెన్సిక్ మెడిసిన్ హెచ్‌వోడీ డా.సాయిసుధీర్ నేతృత్వంలో మెడికవర్ హాస్పిటల్‌లో అవయవాలను సేకరించారు. అవయవ మార్పిడి శస్త్రచికిత్స నిపుణులు డా.అబ్దుల్ సమద్ (యురాలజిస్టు), డా.సిద్ధార్థ హెరూర్(నెఫ్రాలజిస్టు) డా.ప్రవీణ్ (అనస్థీషియా) ద్వారా అవయవాలను సేకరించి గ్రీన్‌చానల్ ద్వారా కర్నూలు హైదరాబాదుకు తరలించారు. రెండు కిడ్నీల్లో ఒక కిడ్నీని కర్నూలు జీజీహెచ్‌కు, మరో కిడ్నీ, లివర్‌ను కర్నూలు కిమ్స్ హాస్పిటల్, లంగ్స్‌ను హైదరాబాదు కిమ్స్ హాస్పిటల్‌కు తరలించారు. అనంతరం అవయవదానంకు అంగీకరించిన తల్లిదండ్రులను ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో డా.ఎల్.భాస్కర్, మెడికవర్ హాస్పిటల్ కర్నూలు క్లస్టర్ హెడ్ మహేశ్వరరెడ్డి అభినందించారు.

# వైద్యుల నిర్లక్ష్యం వల్లే మృతి

- హాస్పిటల్ ఫర్నిచర్, అద్దాలు ధ్వంసం చేసిన మృతురాలి కుటుంబ సభ్యులు
- కరెంటు స్తంభం ఎక్కిన రోగి బంధువు
- శ్రీచక్ర హాస్పిటల్ వద్ద ఉద్రిక్తత
- విచారణ జరపాలని మహిళ భర్త డిమాండ్



మృతురాలి బంధువుల దాడిలో ధ్వంసమైన ఆసుపత్రి అద్దాలు



ఆసుపత్రి వద్ద మృతురాలి బంధువులు



మృతి చెందిన అనిత

**కర్నూలు హాస్పిటల్, జూలై 17 (ఆంధ్రజ్యోతి):** వైద్యుల నిర్లక్ష్యం వల్లే మహిళ చనిపోయిందని రోగి బంధువులు ఆగ్రహంతో గురువారం ఉదయం శ్రీచక్ర హాస్పిటల్ ఫర్నిచర్, అద్దాలు ధ్వంసం చేశారు. ఈ ఘటనతో హాస్పిటల్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. రోగి బంధువు ఒక్కరు కరెంటు స్తంభం ఎక్కారు. బంధువులు, పోలీసులు తెలిపిన వివరాలు.. అనంతపురం జిల్లా పామిడికి చెందిన అనిత(21)కు కల్లూరు ఎస్టేట్‌కు చెందిన నాగేంద్రప్రసాద్‌తో ఏడాది క్రితం పెళ్లయింది. ఈ నెల 15వ తేదీన తీవ్ర చలి జ్వరం రావడంతో రోగిని భర్త సమీపంలో ఉన్న శ్రీచక్ర హాస్పిటల్ తీసుకువచ్చారు. ఫ్లూయిడ్స్ ఎక్కించి రెండు గంటలు వైద్యులు చికిత్స అందించి మందులు రాసి పంపించారు. 16వ తేదీ రాత్రి 11.30 గంటల సమయంలో అపస్మారక స్థితిలో రోగిని భర్త తీసుకువచ్చారు. వైద్యులు పరీక్షించి చూడగా.. రోగి అప్పటికే చనిపోయిందని నిర్ధారించారు. రోగిని అడ్మిషన్ చేసుకోకుండా వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని భర్త ఆరోపించారు.

### హాస్పిటల్ సిబ్బందితో వాగ్వాదం

వైద్యులు నిర్లక్ష్యంతోనే రోగి మృతి చెందిందంటూ బంధువులు గురువారం ఉదయం హాస్పిటల్ ఎదుట ఆందోళనకు దిగారు. హాస్పిటల్ అద్దాలు, ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. హాస్పిటల్ సిబ్బందితో వాగ్వాదం చేశారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని పరిస్థితిని అదుపు చేసి బంధువులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనిత మృతదేహాన్ని శవపరీక్ష కోసం కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

### మందు వికటించడంతోనే..

వైద్యులు ఇచ్చిన మందులు వికటించడంతోనే నా భార్య మృతి చెందింది. ఈ నెల 15వ తేదీ చలిజ్వరంతో క్యాజువాల్టీకి తీసుకు వచ్చా. వైద్యులు ఫ్లూయిడ్స్ పెట్టి మందులు రాసి ఇచ్చారు. మళ్లీ 16వ తేదీ రాత్రి 11గంటలకు రోగిని తీసుకువచ్చాం. వైద్యులు ఐసీయూలో ఉంచి వైద్యం చేయాలని బతిమాలినా పట్టించుకోలేదు. రాసిన మందులకు బదులు మరో రకం మందులు ఇచ్చారు. తక్షణమే దీనిపై విచారణ జరిపించి హాస్పిటల్‌ను సీజ్ చేయాలి.

**● నాగేంద్ర ప్రసాద్, మృతురాలి భర్త**

# అనిత మృతిలో వైద్యుల నిర్లక్ష్యం లేదు

- ఐఎంఏ, అప్నా నాయకులు



మాట్లాడుతున్న ఐఎంఏ, అప్నా నాయకులు

శ్రీచక్ర హాస్పిటల్‌లో రోగి అనిత మృతిచెందడంలో వైద్యుల నిర్లక్ష్యం ఏమాత్రం లేదని ఐఎంఏ అప్నా నాయ కులు, శ్రీచక్ర హాస్పిటల్ యజమాని డా.విజయకుమా ర్‌రెడ్డి తెలి పారు. గురువారం మధ్యాహ్నం ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శులు డా.రామచంద్రనాయుడు, డాఎస్‌వీ రామ్మోహన్ రెడ్డి, అప్నా అధ్యక్ష, కార్యదర్శులు డా.వేణుగోపాల్, డా.బీజీ రాహుల్, సీనియర్ నాయకులు డా.బాల మద్దయ్యలతో కలిసి డా.విజయకుమార్‌రెడ్డి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. బ్రాడ్ డెత్ అయిన రోగిని సరిగ్గా చూడలేదని చెప్పడం సరికాదన్నారు. హాస్పిటల్ ఆస్తులను ధ్వంసం చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. దీనిపై న్యాయపోరాటం చేస్తామని పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు. మందులు వికటించడం అవాస్తవమన్నారు. 15వ తేదీ మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల సమయంలో రోగికి ప్రాథమిక చికిత్స అందించినట్లు తెలిపారు.

# గ్రామాల్లో కక్షలు, కార్పణ్యాలకు ఆజ్యం

- వైసీపీ తాటాకు చప్పళ్లకు భయపడం
- రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం
- ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి
- మంత్రికి ఘనస్వాగతం పలికిన టీడీపీ నాయకులు



మహిళలకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

**బనగానపల్లె, జూలై 17 (ఆంధ్రజ్యోతి):** మాజీ సీఎం జగన్ రౌడీమూకలను, గూండాలను పరామర్శిస్తూ గ్రామాల్లో కక్షలు, కార్పణ్యాలకు ఆజ్యం పోస్తున్నారని రాష్ట్ర ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆరోపించారు. గురువారం యాగంటిపల్లె గ్రామంలో రూ.40 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు. మంత్రి బీసీకి గ్రామ టీడీపీ నాయకులు బండి మౌళీశ్వరరెడ్డి, కుమార్‌స్వామిరెడ్డి, మహేశ్వరరెడ్డి, యాగంటిపల్లె దస్తగిరి, మార్కెట్‌యార్డు చైర్మన్ కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి. టీడీపీ నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా గ్రామంలో జరిగిన బహిరంగ సభలో మంత్రి బీసీ మాట్లాడారు. వైసీపీ తాటాకు చప్పుళ్లకు టీడీపీ నాయకులు భయపడే ప్రసక్తేలేదని అన్నారు. ఎన్నికల వేళ తాము ఇచ్చిన సూపర్ సిక్స్‌ను అమలు చేస్తున్నామన్నారు. జగన్ పరదాల పాలన సాగించి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. యాగంటిపల్లె గ్రామంలో తాను నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను కూడా అడ్డుకొని నీరు అందకుండా చేసిన ఘనత వైసీపీ నాయకులది అన్నారు. విజనరీ లీడర్ అయిన సీఎం చంద్రబాబునాయుడు లోటు బడ్జెట్ ఉన్నా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పయనింప చేస్తున్నారన్నారు. విద్యా వ్యవస్థలో నారాలోకేశ్ విప్లవాత్మక మార్పులు తెచ్చి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. సుపరిపాలన కరపత్రాలు గ్రామంలో మంత్రి బీసీ పంపిణీ చేసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మౌళీశ్వర రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి, బండి కుమార్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి, దస్తగిరి, పాతపాడు సర్పంచ్ మహేశ్వరరెడ్డి, భూషన్న, ఆర్‌సీ నాగిరెడ్డి, చిన్నస్వామి, షేక్షావలి, బాలనాయుడు, కృష్ణానాయక్, తిరుమలేశ్, డీలు నాగశ్రీనివాసులు, మధుసూదన్, ఏఈ సాయికృష్ణ పాల్గొన్నారు.

# మార్కెట్ పాలనాధీశులు



గోల్కొండ అజ్మత్‌బీ, జిందె శారద, ఆకేపోగు సుగుణమ్మ, చింతలగేని నర్సిరెడ్డి

- వ్యవసాయ మార్కెట్ యార్డులకు చైర్మన్లు ఎంపిక
- కర్నూలు చైర్మన్‌గా గోల్కొండ అజ్మత్‌బీ, ఆదోని చైర్మన్‌గా జిందె శారద
- కోడుమూరు చైర్మన్‌గా ఆకేపోగు సుగుణమ్మ, మంత్రాలయం చైర్మన్‌గా చింతలగేని నర్సిరెడ్డి
- అధికారికంగా ప్రకటించిన ప్రభుత్వం
- డైరెక్టర్లు ఎంపిక.. ఆ వెంటనే ఉత్తర్వులు జారీ

**కర్నూలు, జూలై 17(ఆంధ్రజ్యోతి):** తెలుగు తమ్ముళ్లను నామినేటెడ్ పదవులు వరించాయి. జిల్లాలో ఖాళీగా ఉన్న కర్నూలు, ఆదోని, కోడుమూరు, మంత్రాలయం (కోసిగి) వ్యవసాయ మార్కెట్ యార్డులకు పాలనాధీశులను ఎంపిక చేశారు. సుదీర్ఘ కాలంగా టీడీపీ అభివృద్ధి, బలోపేతం కోసం పనిచేసిన కార్యకర్తలకే అధిష్ఠానం పట్టం కట్టింది. డబ్బు బలంతో పదవుల కోసం ప్రయత్నాలు చేసిన నాయకులకు మొండి చూపించారు. తొలి జాబితా మార్కెట్ యార్డుల చైర్మన్ల ఎంపికలో, టీడీపీ సారథ్యంలోని కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వస్తుందని వివిధ సర్వేలు తేల్చి చెప్పడంతో ఎన్నికల ముందు టీడీపీలో చేరి మాజీ వైసీపీ నాయకులకు పదవులు ఇచ్చి, పార్టీకోసం ప్రాణాలు అడ్డం పెట్టిన కార్యకర్తలను అన్యాయం చేశారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో అధిష్ఠానం ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్ (ఐవీఆర్‌ఎస్) సర్వేలు చేసి పార్టీ కోసం పని చేసిన నాయకులు, కార్యకర్తలకే పెద్దపీట వేసిందని తెలుస్తుంది. మార్కెట్ చైర్మన్ల ప్రభుత్వం గురువారం ప్రకటించింది. త్వరలోనే డైరెక్టర్ల ఎంపిక చేసి ఉత్తర్వులు జారీ చేస్తారని మార్కెటింగ్ శాఖ అధికారులు తెలిపారు.

### కీలక మార్కెట్లకు మహిళా చైర్మన్లు

జిల్లాలో కీలకమైన కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్‌గా టీడీపీ మైనార్టీ విభాగం నగర అధ్యక్షుడు గోల్కొండ అబ్దుల్ అమీద్ సతీమణి గోల్కొండ అజ్మత్‌బీ అజ్మత్‌బీని అధిష్ఠానం ఎంపిక చేసింది. వీరి కుటుంబం 15 ఏళ్లకు పైగా టీడీపీలో కొనసాగుతుంది. మంత్రి టీజీ భరత్‌కు అత్యంత సన్నిహితంగా ఉంటున్నారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో నాటి ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ సొంత వార్డులోనే టీడీపీ అభ్యర్థిగా వీరి కుటుంబం నుంచే పోటీ చేసి కార్పొరేటరుగా గెలిచారు. మార్కెట్ చైర్మన్ పీఠం కోసం పలువురు పోటీ పడినా, మంత్రి టీజీ భరత్ జి.అజ్మత్‌బీ పేరు ఒక్కటే ప్రతిపాదించడం, ఆమే చైర్మన్‌గా ఎంపిక కావడంతో పాతబస్తీలో టీజీ వర్గీయులు సంబరాలు చేసుకున్నారు. రాయలసీమలోనే అదిపెద్ద ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్‌గా టీడీపీ సీనియర్ నేత జిందే శంకర్ సతీమణి జిందే శారదను ఎంపిక చేశారు. ఆదోని మార్కెట్ చైర్మన్ పీఠం కోసం కూటమి పార్టీల్లో పలువురు ముఖ్య నాయకులు పోటీ పడ్డారు. టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కె.మీనాక్షినాయుడు, టీడీపీ సీనియర్ నాయకుడు ఉమాపతినాయుడులు బీసీ సామాజికవర్గానికి చెందిన ముగ్గురు మహిళల పేర్లను సిఫార్సు చేశారు. ఐవీఆర్‌ఎస్ సర్వేలో జిందే శారద అగ్రస్థానంలో నిలవడంతో అధిష్ఠానం ఆమే పేరునే ఖారారు చేసింది. టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీలో కొనసాగుతున్నా పదవులు ఆశించకుండా పార్టీ కోసం పని చేశారు. మీనాక్షినాయుడు కుటుంబానికి సన్నిహితంగా ఉంటున్నారు. కష్టపడే కార్యకర్తలకే అధిష్ఠానం ప్రాధాన్యత ఇచ్చిందంటూ ని, బాణా సంచకాల్చి సంబరాలు చేసుకున్నారు.

### కార్యకర్తలకు పెద్దపీట

కోడమూరు మార్కెట్ చైర్మన్‌గా బి.తాండ్రపాడు సర్పంచి ఆకేపోగు జయన్న భార్య ఆకేపోగు సుగుణమ్మను ఎంపిక చేశారు. గత ఎన్నికల్లో టీడీపీ ఎమ్మెల్యే టికెట్ కోసం జయన్న చివరి వరకు ప్రయత్నాలు చేశారు. కేడీసీసీ చైర్మన్ డి.విష్ణువర్ధన్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడుగా ఉంటున్నారు. జయన్న భార్య ఆకేపోగు సుగుణమ్మ పేరును కేడీసీసీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి సిఫార్సు మేరకు అధిష్ఠానం ఎంపిక చేసింది. ఆయన వర్గీయుల్లో సంబరాలు మిన్నంటాయి. మంత్రాలయం (కోసిగి) మార్కెట్ యార్డు చైర్మన్‌గా టీడీపీ కోసిగి పట్టణ అధ్యక్షుడు చింతలగేని నర్సిరెడ్డిని ఎంపిక చేశారు. టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి ఈయన పేరును సిఫార్సు చేశారు. టీడీపీలో 20 ఏళ్లకు పైగా నమ్మకమైన కార్యకర్తగా పని చేస్తున్నాడు. అయితే.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీపీ, కోసిగి సర్పంచి పదవి ఆశిస్తున్న ఈయన మార్కెట్ చైర్మన్ పదవిపై అయిష్టతో ఉన్నట్లు తెలుస్తుంది. నాలుగురు చైర్మన్లగా ఎంపిక అయితే.. ముగ్గురు మహిళలు కావడం కొసమెరుపు.

## ఇన్‌చార్జి సీఎస్‌ఆర్‌ఎంవోగా డాక్టర్ వెంకటరమణ



**కర్నూలు హాస్పిటల్, జూలై 17 (ఆంధ్రజ్యోతి):** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఇన్‌చార్జి సివిల్ సర్జన్(సీఎస్) ఆర్‌ఎంవోగా సీనియర్ వైద్యులు డా.టీసీహెచ్ వెంకటరమణ నియమితులయ్యారు. కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.కే.వెంకటేశ్వర్లు వినతి మేరకు కర్నూలు మెడికల్ కాలేజీ ఎస్‌పీఎం డిపార్టుమెంటులో డిప్యూటీ సివిల్ సర్జన్‌గా పనిచేస్తున్న డా.వెంకటరమణను ఇన్‌చార్జి సీఎస్‌ఆర్‌ఎంవోగా నియమిస్తూ గురువారం ప్రిన్సిపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. కొవిడ్ సమయంలోనూ ఆర్‌ఎంవోగా ఆయన చేసిన సేవలను గుర్తించి వాటిని వినియోగించుకోవాలన్న ఉద్దేశంతో హాస్పిటల్ సూపరింటెం డెంట్ ఇన్‌చార్జి సీఎస్‌ఆర్‌ఎంవోగా నియమించినట్లు తెలిసింది.





**CHANGE OF NAME**

I, **Sheik Ameer Basha** (Old Name) S/o. S.Madar Saheb, H.No:28-1052-42-B2, Deva Nagar, Nandyal (Md), Nandyal (Dt)-518501, A.P., hereby declare that henceforth I have changed my Name from Sheik Ameer Basha to **SHAIK AMEER BASHA** (New Name) S/o.S.Madar Saheb

AJL-236908

**CHANGE OF NAME**

I, **Mulla Sumayya Banu** (Old Name) W/o. Mulla. Abdul Sattar, H.No:9-159, Chandpeta, Sirvel (Md), Nandyal (Dt) - 518563, A.P., hereby declare that hence forth, I have Changed my name from Mulla Sumayya Banu to **MULLA. SUMAIAH BANU** (New Name) W/o.Mulla Abdul Sattar

AJL-236908

**CHANGE OF NAME**

I, **Ghor Ussen** (Old Name) S/o. Shalesa, HNo: 28-85-2, Neeli Thotla Veedhi, Atmakur (Md), Nandyal (Dt)- 518422, A.P., hereby declare that henceforth I have Changed my name from Ghor Ussen to **GHORA HUSSIN** (New Name) S/o.Shalesa

AJL-236908

**CHANGE OF NAME**

My name is mentioned in Aadhaar card No. 892942538540 as **Ramisetty Veerabhadrudu** but name is mentioned in S.S.C certificate No.016753 as **Ramshetty Veerabhadrudu** and also my name is mentioned in passport (H6370911) as **Ram Setty Veerabhadrudu** and Ramisetty, Ram Setty and Ramshetty surnames are belonging to me only these are one and same person.my father name is called as Peddaveeraiah and Veeraiah, both names are one and the same belonging to my father. R/o H.No: 1-40, Thodendlapalle Village, Chagala marri Mandal, Nandyal Dist, A.P 518553

AJL-22625

**బంగారం కొనబడును**

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:**7382114647.**

AJA- 237913

**పాఠకులకు ముఖ్య గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటన దారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి



## ప్రజలకు అండగా ఉంటాం

● జిల్లా ఇన్‌చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు
● ఆలూరు టీడీపీ నాయకులతో మంత్రి భేటీ



నాయకులతో మాట్లాడుతున్న నిమ్మల రామానాయుడు

**కర్నూలు అర్బన్, జూలై 17(ఆంధ్రజ్యోతి):** ప్రజలకు టీడీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. గురువారం జిల్లా టీడీపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్సీ బీటీ నాయుడుల ఆధ్వ ర్యంలో ఆలూరు నియోజకవర్గంలోని నాయకులతో కలిసి మంత్రి సమీక్షించారు. మంత్రి నిమ్మల మాట్లాడుతూ ఆలూరులో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమానికి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆలూరు నియోజకవర్గం పరిశీలకుడు పూల నాగరాజు, నియోజకవర్గం పార్టీ అభ్యర్థి బి.వీరభద్రగౌడ్, రాష్ట్ర వాల్మీకి సంక్షేమ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, నాయకులు వైకుంఠం జ్యోతి, వైకుంఠం శివప్రసాద్, అశోక్ కుమార్ యాదవ్, టి.టిపవయ్య, ప్రహ్లాదరెడ్డి, మీనాక్షి నాయుడు, కె.నర్సిరెడ్డి, గుమ్మనూరు సుధాకర్ పాల్గొన్నారు.

## మహాసభలను విజయవంతం చేద్దాం



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య

**కర్నూలు న్యూసిటీ, జూలై 17(ఆంధ్రజ్యోతి):** ఆగస్టు 9, 10, 11 తేదీల్లో కర్నూలులో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) జిల్లా 24వ మహాస భలను విజయవంతం చేద్దామని జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పిలుపుని చ్చారు. గురువారం సీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిత్యం కరువుతో సతమతమవుతున్న జిల్లాను ఆదుకో వాలన్నారు. పనులు దొరక్క ఇతర ప్రాంతాలకు వెళ్లే వలసలను నివారిం చాలన్నారు. జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులపై, కరువు కాటకాలాపై, జిల్లా సమగ్రాభివృద్ధికి రావాల్సిన నిధులు, పరిశ్రమలపై సమగ్రంగా చర్చిం చేందుకు జిల్లా మహాసభలకు నగరం వేదిక కానుందన్నారు. సమా వేశంలో జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప, సీనియర్ నాయకుడు కె.జగ న్నాథం, నగర కార్యవర్గసభ్యుడు బి.వెంకటేష్, సహాయ కార్యదర్శులు మహేష్, శ్రీనివాసరావు, జి.చంద్రశేఖర్, భారతి, గిడ్డమ్మ పాల్గొన్నారు.

## వైద్యసిబ్బందికి సన్మానం

**కోడుమూరు రూరల్, జూలై 17(ఆంధ్రజ్యోతి):** లద్దగిరి పీహెచ్‌సీలో వైద్యాధికారి భాస్కర్ అధ్యక్షతన బదిలీ అయిన వైద్యసిబ్బందిని గురువారం ఘనంగా సన్మానించారు. కోడుమూరు కో లోకేటెడ్ ఆరోగ్య విస్తరణాధికారి నరసప్ప, ఎంఎన్‌వో జోసెఫ్ రాజ్, 10 మంది గ్రేడ్-3 ఆరోగ్య కార్యకర్తలను శాలువలు, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు జయంతి, మదన్‌శేఖర్, సీహెచ్‌వో శాంతమ్మ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శ్రీనివాస్ యాదవ్, ఎంపీహెచ్‌ఈవో కృష్ణమోహన్, సూపర్‌వైజర్లు కమాల్ సాహేబ్, శారదాదేవి, ఉమాబాయి, లక్ష్మి పాల్గొన్నారు.

## నేడు ధర్నా

**కర్నూలు ఎడ్యుకేషన్, జూలై 17(ఆంధ్రజ్యోతి):** 2003 డీఎస్సీ ఉపాధ్యా యులందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ శుక్రవారం శ్రీకృష్ణ దేవరాయల సర్కిల్ ధర్నా చౌకులో ధర్నా చేస్తున్నట్లు డీఎస్సీ 2003 ఉపాధ్యాయుల ఫోరం వెంకటేశ్వర్లు, మదార్ హుసేన్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2003 డీఎస్సీ ఉపాధ్యాయులందరికీ పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనం తరం కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం అంది స్తామన్నారు. 2003 డీఎస్సీ పెన్షన్ సాధన సమితి ధర్నా కార్యక్రమానికి ఉపా ధ్యాయులంతా హాజరై విజయవంతం చేయాలన్నారు.

## డిప్లమా కోర్సులతో ఉద్యోగావకాశాలు



మాట్లాడుతున్న కేవీ సుబ్బారెడ్డి

**కర్నూలు ఎడ్యుకేషన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి):** డిప్లమా కోర్సులతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉంటాయని కేవీ సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలల చైర్మన్ డా.కేవీ సుబ్బారెడ్డి విద్యార్థులకు సూచిం చారు. గురువారం స్థానిక కేవీ సుబ్బారెడ్డి పాలిటెక్నికల్ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం జరిగింది. కేవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రెగ్యులర్‌గా కళాశాలకు హాజరై అధ్యాపకులు చెబు తున్న పాఠ్యాంశాలను విన్నట్లయితే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుం దన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ విజయ లక్ష్మమ్మ, ప్రిన్సిపాల్ కన్నా కుమార్, విజయకుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## చలో విజయవాడను జయప్రదం చేయాలి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

**కల్లూరు, జూలై 17(ఆంధ్రజ్యోతి):** విద్యుత్ శాఖలో పనిచేస్తున్న మీటర్ రీడర్స్, కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై ఈనెల 21న తలపెట్టిన చలో విజయవాడను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మీటర్ రీడర్స్ గౌరవ అధ్యక్షుడు మునెప్ప పిలుపునిచ్చారు. గురు వారం స్థానిక సీపీఐ కార్యాలయంలో చలో విజయవాడ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాజేష్‌గౌడ్, నగర కార్య దర్శి చంద్రశేఖర్, హమీద్, బి.రాజు, వీరశేఖర్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**సి.బెళగల్, జూలై 17(ఆంధ్రజ్యోతి):** ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశు భ్రత పాటించాలని వైద్యాధికారి మిథున్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని తిమ్మనదొడ్డి, చింతమానుపల్లె గ్రామాల్లో ఆయన పర్య టించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కలుషిత నీరు తాగ డం వల్ల వాంతులు, విరేచనాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్క రూ తమ ఇళ్ల దగ్గర మురుగు గుంతలను పరిశుభ్రంగా ఉంచుకో వా లన్నారు. ఆయన వెంట హెల్త్ సిబ్బంది ఉన్నారు.



సీఎం చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలుకుతున్న కలెక్టర్ రంజిత్ బాషా, ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఎంపీ నాగరాజు, ఎమ్మెల్యేలు గౌరు చరిత, బొగ్గుల దస్తగిరి, తిక్కారెడ్డి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు

# చంద్రబాబుకు ఘన స్వాగతం

● భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు

**ఓర్వకల్లు, జూలై 17(ఆంధ్రజ్యోతి):** నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి రాయలసీమ జిల్లాల కు కృష్ణా జలాలను విడుదల చేసే కార్యక్రమానికి వెళ్లేందుకు ఓర్వకల్లు విమానాశ్రయానికి గురువారం విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకు విమానాశ్రయంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు. వారిలో ఎమ్మెల్సీ బీటీ నాయుడు, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, కలెక్టర్ రంజిత్ బాషా, ఎస్పీ విక్రాంత్ పాటిల్, కోడుమూరు, ఎమ్మిగనూరు, పత్తికొండ ఎమ్మెల్యేలు బొగ్గుల దస్తగిరి, కేఈ శ్యాంబాబు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కురువ సంక్షేమ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, రాష్ట్ర వాల్మీకి సంక్షేమ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, పీఏసీఎస్ చైర్మన్ రమణ, ఏపీఎస్‌ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పూల నాగరాజు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, మాజీ ఎంపీ సంజీవ కుమార్, మాజీ ఎమ్మెల్సీ మహ్మద్ ఇక్బాల్, ఆదోని మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి, ఆలూరు ఇన్‌చార్జి వీరభద్రగౌడు, టీడీపీ నాయకులు తుగ్గలి నాగేంద్రతో పాటు, ఎయిర్‌పోర్టు డైరెక్టర్ విద్యాసాగర్, విద్యాసంస్థల అధినేత కేవీ సుబ్బారెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ గోవిందరెడ్డి, నాయకులు పార్వతమ్మ, విశ్వేశ్వరరెడ్డి, పెరుగు పురుషోత్తంరెడ్డి, దేశం సత్యనారాయణ, ఆర్డీవో సందీప్ కుమా ర్, తహసీల్దార్లు, విద్యాసాగర్, ఆంజనేయులు, డీఎస్పీ బాబు ప్రసాద్, సీఐ చంద్రబాబు నాయుడు ఉన్నారు. విమానాశ్రయం వద్ద దాదాపు 15 నిమిషాలపాటు చంద్రబాబు ప్రజాప్రతినిధులు, అధికారులతో ముచ్చ టించారు.

**ఓర్వకల్లు ఎయిర్‌పోర్టులో ముఖ్యమంత్రికి ఆత్మీయ వీడ్కోలు**
నంద్యాల జిల్లా పర్యటన ముగించుకుని సాయంత్రం తిరిగి ఓర్వకల్లు ఎయిర్‌పోర్టుకు విచ్చేసిన సీఎం చంద్రబాబుకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. తిరుగు ప్రయాణంలో కలెక్టర్ రంజిత్ బాషా, ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, నంద్యాల టీడీపీ జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, మోహన్ రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, నాగేశ్వరరెడ్డిలు సీఎంకు ఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం ముఖ్యమంత్రి ఎయిర్‌పోర్టు నుంచి గన్నవరం ఎయిర్‌పోర్టుకు బయలుదేరి వెళ్లారు.

**సీఎం పర్యటన వివరాలు:** చంద్రబాబు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో ఓర్వకల్లు ఎయిర్‌పోర్టుకు 12.40 గంటలకు చేరుకోగా, 12.55 గంటల పాటు ప్రజాప్రతినిధులు, అధికారులతో ముచ్చటించారు. మధ్యాహ్నం ఒంటి గంటకు ఓర్వకల్లు ఎయిర్‌పోర్టు నుంచి హెలిప్యాడ్‌లో మల్యాలకు వెళ్లారు. అక్కడ కార్యక్రమాలు ముగించుకుని 4.44 గంటలకు ఓర్వకల్లు విమానాశ్రయం చేరుకుని 4.58 గంటలకు ప్రత్యేక విమానంలో విజయవాడ గన్నవరానికి బయలుదేరి వెళ్లారు. ఓర్వకల్లు విమానాశ్రయానికి చంద్రబాబు రానున్న సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

**రాయలసీమ అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం**
**కర్నూలు అర్బన్/ కలెక్టరేట్:** రాయలసీమ అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని రాయలసీమ విద్యార్థి యువజన సంఘాల జేఏసీ చైర్మన్ తెలుగు యువత నాయకులు శ్రీరాములు అన్నారు. గురువారం ఓర్వకల్లు విమానాశ్రయంలో నంద్యాల పార్లమెంట్ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్యలతో కలిసి ఆయన చంద్రబాబును కలిసి విన్నవించారు. కరువు రాయలసీమకు హంద్రీనీవా కాలువ ద్వారా నీరు విడుదల చేయడం ద్వారా మూడు జిల్లాల రైతులకు సాగు నీరు అందిం చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఓర్వకల్లును పారిశ్రామిక హబ్‌గా గుర్తించి పరిశ్రమలు తెచ్చి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పిం చాలని కోరారు.

**తాగునీటి సమస్యను పరిష్కరించాలి**
**కోడుమూరు/ కోడుమూరు రూరల్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా గురువారం ప్యాలకుర్తి వాసి టీడీపీ నాయకులు రమేష్ వినతి పత్రం అందజేశారు. ఓర్వకల్లు విమానాశ్రమంలో మాజీ ఎంపీ సంజీవ్‌కు మార్‌తో కలిసి ముఖ్యమంత్రికి కోడుమూరు మండలంలో తాగునీటికి శాశ్వత పరిష్కారం చూపాలని విన్నవించారు.



చంద్రబాబుకు పుష్పగుచ్ఛం ఇస్తున్న టీడీపీ మండల కన్వీనర్ గోవిందరెడ్డి, మాజీ ఎంపీ సంజీవకుమార్

**కర్నూలు స్పోర్ట్స్:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించాలని రాయలసీమ మాజీ ఐజీ మహ్మద్ ఇక్బాల్ ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు.

## డీసీఎంఎస్ సంస్థను బలోపేతం చేయండి

**కర్నూలు అగ్రికల్చర్/ అర్బన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి):** జిల్లా సహకార మార్కెటింగ్ సంస్థ బలోపేతానికి చర్యలు తీసుకోవాలని ఉమ్మడి కర్నూలు జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. గురువారం ఓర్వకల్లులో చంద్రబాబును నాగేశ్వరరావు యాదవ్ కలిసి వినతిపత్రం అందించారు. ఒకప్పుడు డీసీఎంఎస్ సంస్థ ద్వారా రైతులకు ఎన్నోప్రయోజనాలు అందేవనీ, కాలక్రమేణా ఈ సంస్థ బలహీనమైపోయిందని సీఎం దృష్టికి తెచ్చారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న 17 కేంద్రాల్లో సొంత బిల్డింగులను నిర్మించేందుకు అవసరమైన నిధులు విడుదల చేయాలని సీఎంకు విజ్ఞప్తి చేశారు. డీసీఎంఎస్‌లో ఎరువులు సక్రమంగా అందుబాటులో ఉంచాలని మార్కెఫెడ్ విభాగాన్ని ఆదేశించాలని సీఎంను చైర్మన్ కోరారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మేనేజర్ రాజేష్, బ్రాంచ్ మేనేజర్లు పాల్గొన్నారు.



చంద్రబాబుకు వినతి పత్రం ఇస్తున్న నాగేశ్వరరావు యాదవ్

# కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం సుభిక్షం

కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరి

**కర్నూలు రూరల్ జూలై 17(ఆంధ్రజ్యోతి):** కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. కర్నూలు మండలం దేవమాడ గ్రామంలో గురువారం జరిగిన ప్రభుత్వ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఆయన ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచు బోయ ఈశ్వరయ్య, నాయకులు గొల్లకృష్ణ, నాగరాజు, స్టాంటన్‌పురం క్లస్టర్ ఇన్‌చార్జి నాగమధు, పద్మ, ప్రకాష్, సయ్యద్ బేగం, వెంకటేష్ పాల్గొన్నారు.



దేవమాడలో ప్రజలకు కరపత్రాన్ని అందిస్తున్న కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరి

**సూపర్‌సిక్స్ పథకాలందించడమే ప్రభుత్వ లక్ష్యం**
**గూడూరు:** అరులందరికీ సూపర్ సిక్స్ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పట్టణ టీడీపీ అధ్యక్షుడు కురుకుంద రామాంజనేయులు అన్నారు. గురువారం గూడూరు పట్టణంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ రేమట వెంకటేశ్వర్లు, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు వీర కుమార్, జిల్లా బీసీసెల్ కార్యదర్శి నాగప్ప యాదవ్ నాయకులు చాంద్‌బాషా, నరసింహులు, సులేమాన్, శేఖర్, గిడ్డయ్య, గౌండా కుమార్ పాల్గొన్నారు.

● ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని మండల టీడీపీ అధ్యక్షుడు జె సురేష్ అన్నారు. గురువారం మండలంలోని కె నాగలాపురం గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా స్థానిక టీడీపీ నాయకులతో కలిసి జె సురేష్ ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమం పథకాలను ప్రజలకు వివరించారు.కార్యక్రమంలో సీనియర్ టీడీపీ నాయకుడు గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

**సి.బెళగల్:** మండలంలోని గొల్లలదొడ్డి గ్రామంలో టీడీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్ అధ్యక్షతన తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయనతోపాటు టీడీపీ నాయకులు జగన్‌రెడ్డి, వెంకటేశ్వరగౌడు, జిల్లా ముస్లిం మైనార్టీ నాయకుడు దూద్‌వలి గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హనుమంతుగౌడు, రాజు పాల్గొన్నారు.

## పారిశుధ్య నిర్వహణలో సిబ్బందే కీలకం

కమిషనర్ విశ్వనాథ్



మాట్లాడుతున్న కమిషనర్ విశ్వనాథ్

**కర్నూలు న్యూసిటీ, జూలై 17(ఆంధ్రజ్యోతి):** నగరంలో మెరుగైన పారిశుద్ధ్యాన్ని అందించడంలో పర్యవేక్షక సిబ్బందిదే కీలక పాత్ర అని నగర పాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. గురువారం స్థానిక ఎస్‌బీఐ కాలనీలోని నగర పాలక సమావేశ భవనంలో పారిశుద్య విభాగ పర్యవేక్షక సిబ్బందితో సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ పర్యవేక్షక సిబ్బంది నిరక్ష్యం కారణంగా పారిశుధ్యం లోపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారానికి ఒక్కసారి ప్రతి డ్రైనేజీ కాలువలో పూడికతీత పనులు చేపట్టాలని, కార్మికులు యూనిఫాం ధరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాణిజ్య దుకాణాల వద్ద చెత్త కుండీలు తప్పనిసరిగా ఉండేలా చూడాలని అన్నారు. అదేవిధంగా ట్రేడ్ లైసెన్సు బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. నాలుగు రోజుల్లో బకాయిలను పూర్తి స్థాయిలో రాబట్టాలని ఆదేశించారు. బృందంగా ఏర్పడి నాలుగు రోజుల్లో బకాయిలు వసూలు చేయాలని ఆదేశించారు.

● అన్న క్యాంటీన్లలో ఆహారం రుచికరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ నిర్వాహకులకు ఆదేశించారు. సెట్కూరు కార్యాలయం సమీపంలోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. కృష్ణానగర్, కల్లూరు, బిర్లా కాంపౌండు, వెంకటరమణ కాలనీ ప్రాంతాల్లో పారిశుధ్య పనులను కమిషనర్ తనిఖీ చేశారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ ఆర్‌జీవీ కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్‌రెడ్డి, ప్రజారోగ్య అధికారి కె.విశ్వేశ్వరరెడ్డి, శానిటేషన్ సూపర్‌వైజర్ నాగరాజు పాల్గొన్నారు.

# గోకులం బిల్లుల కోసం నిరీక్షణ

● షెడ్ల నిర్మాణం పూరైనా మంజూరుకాని బిల్లులు
● మినీ గోకులం లబ్ధిదారుల ఆవేదన

**కల్లూరు, జూలై 17(ఆంధ్రజ్యోతి):** పాడిరైతుల కోసం ప్రభుత్వం మినీ గోకులం షెడ్లు మంజూరు చేసింది. మినీ గోకులం షెడ్లు పూర్తయి నెలలు గడుస్తున్నా వాటికి సంబం ధించిన బిల్లులు ఇంకా మంజూరుకాలేదు. ఉపాధి హామీ పథకం కింద ప్రభుత్వం మండల వ్యాప్తంగా 26 మంది లబ్ధిదారులకు మినీ గోకులం షెడ్లు మంజూరు చేసింది. వాటిలో పర్ల-7, బస్తిపాడు-2, నాయకల్లు-5, తడకన పల్లె-7, ఉలిందకొండ-3, ఏ.గోకులపాడు-2 మంజూరు కాగా నాయకల్లు-1, బస్తిపాడు-1, పర్ల-1 పెండింగ్ ఉండగా 23 మినీ గోకులం షెడ్ నిర్మాణాలు పూర్తయ్యాయి. రూ.లక్షల్లో బిల్లులు రావాల్సి ఉంది. అయితే 8నెలలు అవు తున్నా బిల్లులు అందకపోవడంతో అప్పుతెచ్చుకుని నిర్మాణాలు చేసుకున్న రైతులు అవస్థలు పడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి మినీ గోకులం షెడ్ల బిల్లులు త్వరగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



కల్లూరు మండలంలో నిర్మాణం పూర్తయిన మినీ గోకులం షెడ్డు

**బిల్లులు ప్రభుత్వానికి పంపాం**
మొదటి విడతలో మొత్తం 26 గోకులం షెడ్లు మంజూరయ్యాయి. అందులో 23 నిర్మాణాలు పూర్తి కాగా 3 నిర్మాణాలు పూర్తికాలేదు. ప్రతి లబ్ధిదారునికి దాదాపు రూ.50 వేలు బిల్లులు వచ్చాయని, మిగిలిన నిర్మాణ బిల్లులు ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు పంపాము. కేంద్ర ప్రభుత్వం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలో నగదు జమ చేస్తుంది.

● రమాదేవి, ఏపీవో, కల్లూరు

# పొంచి ఉన్న ప్రమాదం

● పెద్దపాడు మలుపు వద్ద బ్రిడ్జిపై దెబ్బతిన్న రక్షణ గోడలు

**కల్లూరు, జూలై 17(ఆంధ్రజ్యోతి):** కర్నూలు-కోడుమూరు రహదారి పెద్దపాడు మలుపు వద్ద వక్కెరవాగు వంతెనపై ప్రమాదం పొంచి ఉంది. నిత్యం వందలాది వాహనాలు ఈ రహ దారిపై ప్రయాణాలు సాగిస్తున్నాయి. వక్కెరవాగు బ్రిడ్జిపై రోడ్డుకు ఇరువైలా రక్షణ గోడలు దెబ్బతిని ఏళ్ల గడుస్తోంది. భారీ వాహనాలు తిరిగే రహదారిలో వంతెనపై రక్షణ గోడలు పడిపో యిన అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు, వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెద్దపాడు వక్కెరవాగుపై ఉన్న ఈ బ్రిడ్జిపై కనీస మరమ్మతుకు నోచుకోవడం లేదని అధికారుల నిర్లక్ష్యంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సమ స్యపై వాహనదారులు, ప్రజలు సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించు కోవడం లేదని వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి పెద్దపాడు మలుపు వద్ద వంతెనపై రోడ్డుకు ఇరువైపులా రక్షణ గోడలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



పెద్దపాడు వద్ద దెబ్బతిన్న బ్రిడ్జి రక్షణ గోడ

## ఎరువుల దుకాణాలపై దాడులు



ఎరువుల స్టాక్ రికార్డులను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

**కోడుమూరు, జూలై 17(ఆంధ్రజ్యోతి):** పట్టణంలోని ఎరువుల దుకాణాలపై వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం ఏడీఏ రమేష్‌బాబు, కడప విజిలెన్స్ ఆఫీసు సీఐ నారాయణ బృందం, మండల వ్యవసాయ అధికారి రవిప్రకాష్ కలిసి దాడులు నిర్వహించారు. పట్టణంలోని వెంకటేశ్వర, కోరమాండల్, లక్ష్మీ ఫర్టిలైజర్స్ దుకాణాల్లో తనిఖీలు చేపట్టారు. లక్ష్మీ ఫర్టిలైజర్స్ ఈ పాస్ మిషన్‌లో ఎంట్రీ చేయకుండా రైతులకు ఎరు వులను విక్రయించారు. దీంతో 17మెట్రిక్ టన్నుల ఎరువుల విక్రయించ కుండా నిలుపుదల చేశారు. వీటి విలువ రూ.21.53 లక్షలు ఉంటుందని అధికా రులు చెప్పారు. ఈ పాస్‌లో నమోదు చేసిన అనంతరం ఎరువులను విక్ర యించాలని అంతవరకు విక్రయాలను నిలిపివేస్తున్నట్లు డీలర్‌ను ఆదేశించారు.

## ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

**సి.బెళగల్, జూలై 17(ఆంధ్రజ్యోతి):** ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని విజిలెన్సు సీఐ వెంకటనారాయణ దుకాణం యజమానులను హెచ్చరించారు. గురువారం మండల కేంద్ర మైన సి.బెళగల్‌లో ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఆయా దుకాణాలలో రైతులకు విక్రయించే ఎరువులు, విత్తనాలకు బిల్లులు ఇవ్వడం లేదని రైతులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆయన దుకాణాలను తనిఖీ చేశారు. ఒంగోలు ఏడీఏ రమేష్‌బాబు, సి.బెళగల్ ఏవో మల్లేష్‌కుమార్ ఉన్నారు.



దుకాణంలో తనిఖీ చేస్తున్న విజిలెన్సు సీఐ వెంకటనారాయణ


సీఎం చంద్రబాబుతో మీనాక్షినాయుడు, ఎమ్మెల్యే శ్యాంబాబు, కప్పట్రాళ్ల బొజ్జమ్మ, తుగ్గలి నాగేంద్ర, దేవేంద్రప్ప, వీరభద్రగౌడ్, వైకుంఠం జ్యోతి

## సీఎంను కలిసిన నాయకులు

గురువారం నంద్యాల పర్యటనకు వచ్చిన సీఎంను ఆదోని, పత్తికొండ, ఆలూరు నియోజకవర్గాల నాయకులు కలిశారు. తమ నియోజకవర్గాల సమస్యలను తెలియజేశారు.

## బీఎల్‌వోలకు శిక్షణ

వెల్దుర్తి, జూలై 17(ఆంధ్రజ్యోతి): స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం తహసీల్దార్ చంద్రశేఖరవర్మ, ఎలక్షన్ ఈడీపీ లక్ష్మీ, ట్రైనర్ గుండాల నాయక్ బీఎల్‌వోలకు శిక్షణ ఇచ్చారు. ఓటర్ల నమోదు, సవరణ, మృతిచెందిన ఓటర్ల తొలగింపు, ఇంటింటి ఓటరు సర్వేలో చేపట్టాల్సిన విధివిధానాలను తెలియజేశారు. డీటీ గురుస్వామి, బీఎల్వోలు పాల్గొన్నారు.

## పిల్లలు బడిలో ఉండాలి : ఎమ్మెల్యే


పత్తికొండలో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేఈ

పత్తికొండ, జులై 17 (ఆంధ్రజ్యోతి): బడి ఈడు పిల్లలంతా బడిలో ఉండాలని ప్రభుత్వం 'తల్లికివందనం' అమలు చేసిందని ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు అన్నారు. గురువారం పట్టణంలోని మడ్డిగేరిలో ఇంటింటికి తిరిగి ప్రజలతో మాట్లాడారు. తల్లికి వందనం అందలేదని, పాత విద్యుత్ స్థంభాలతో విద్యుదాఘవ వస్తోందని, సీసీ రోడ్లు వేయాలని మహిళలు ఎమ్మెల్యేకు ఇబ్బందులు తెలుపుకున్నారు. వెంటనే ఆయన సమస్యలను రాసుకోవాలని, సచివాలయ, పంచాయతీ సిబ్బందికి సూచించారు. బీటీ గోవిందు, సోడాలరామాంజి, పర్లరమేష్, బీటిపవన్, క్రాంతిరవి, చక్కాగోపాలయ్యఉన్నారు.

## పీహెచ్‌సీలో కు.ని. ఆపరేషన్లు చేయాలి


అధికారికి వినతిపత్రం ఇస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

దేవనకొండ, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాలలోనే కుటుంబ నియంత్రణ అపరేషన్లు చేయలని ఏఐవైఎఫ్ నాయకులు రవికుమార్, రామాంజినేయులు డిమాండ్ చేశారు. మండలంలోని మహిళలు ఆపరేషన్ల కోసం దూర ప్రాంతాలకు వ్యయప్రయాసాలతో వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మాదిరిగానే స్థానిక వైద్యశాలలో కొనసాగించాలని ఎంపీడీవో కార్యాలయ అడ్మినిస్ట్రేషన్ అధికారి నాగమ్మకు వినతిపత్రం ఇచ్చారు.

## పైప్‌లైన్ లీకేజీకి పరిష్కారం


మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

ఆదోని టౌన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని అమరావతి నగర్ ప్రాంతంలో గురువారం తాగునీటి పైప్‌లైన్ పగిలిపోయింది. వార్డు కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ ఎంఈ వెంకట చలపతి దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో సిబ్బంది మర్మతులు చేసి, నీటి సరఫరాను పునరుద్ధరించారు.

## పందికోన నుంచి నీటి విడుదల


నీరు విడుదల చేస్తున్న నాయకులు, అధికారులు

పత్తికొండ, జులై 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పందికోన రిజర్వాయర్ నుంచి కుడి, ఎడమ కాలువలకు గురువారం టీడీపీ నాయకులు నీటిని విడుదలచేశారు. పత్తికొండ, దేవనకొండ, కోడుమూరు మండలాల్లో 65వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందాలి. పనులు పెండింగ్ ఉండడంతో, 15వేల ఎకరాలకు మాత్రమే నీరు అందే అవకాశం ఉందని టీడీపీ నాయకుడు సాంబ శివారెడ్డి తెలిపారు. రామా నాయుడు, ప్రమోద్‌కుమార్‌రెడ్డి, కడవల సుధాకర్, దేవనకొండ నాయకులు విజయబాస్కర్‌గౌడ్, ఉచ్చీరప్ప, మల్లికార్జునగౌడ్, అధికారులు ఉన్నారు.

## పుస్తకాలు ఇవ్వకుండా పరీక్షలా?

పత్తికొండటౌన్, జూలై17(ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయకుండానే యూనిట్ పరీక్షలు ఎలా నిర్వహిస్తారని ఏఐఎస్ఎఫ్ నాయకులు బాలు, రంగ స్వామి ప్రశ్నించారు. గురువారం కళాశాలలో మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై నెల కావొస్తున్నా, పాఠ్య పుస్తకాలను విద్యార్థులకు అందలేదన్నారు. విద్యారంగం పట్ల నిర్లక్ష్యం తగదన్నారు. మనోహర్, కృష్ణ, దివాకర్ పాల్గొన్నారు.

## ప్రకటన

షెడ్యూలు దాఖలా ఆస్తి శ్రీ టి.జి విరుపాక్ష శెట్టి, తండ్రి. టి.జి.తిమ్మయ్య శెట్టి గారికి చెందినది. ఆయన తదనంతరం ఆయన భార్య శ్రీమతి విశాలాక్షమ్మ మరియు సంతానము అయిన టి.జి.రాంప్రసాద్, టి.జి.వీరరాఘవులు, టి.జి.ప్రహ్లాద శెట్టి మరియు శ్రీమతి నూకల గీతారాణీలకు సంక్రమించినది. టి.జి.ప్రహ్లాద శెట్టి తన బాగపు ఆస్తిని తన తల్లి శ్రీమతి టి.జి.విశాలాక్షమ్మ మరియు సోదరులయిన టి.జి.రాంప్రసాదులకు హక్కు విడుదల దస్తావేజు నెం: 2101/1994, తేది : 21-07-1994 ద్వారా వదులుకున్నాడు. అలాగే టి.జి.వీర రాఘవులు తన బాగపు ఆస్తిని తన తల్లి శ్రీమతి టి.జి.విశాలాక్షమ్మ మరియు సోదరులయిన టి.జి.రాంప్రసాదులకు హక్కు విడుదల దస్తావేజు నెం: 20/1998, తేది : 12-12-1997 ద్వారా వదులుకున్నాడు.శ్రీమతి టి.జి.విశాలాక్షమ్మ తేది : 13-03-2024వ తేదీన మరణించినది. ఆమె తన జీవితకాల మందు అనగా తేది : 09-10-2014వ తేదీన వ్రాయించి యిచ్చిన వీలునామా మేరకు, ఆమె తన బాగపు ఆస్తిని, తన పెద్ద కుమారుడయిన టి.జి.రాంప్రసాదు కు యిచ్చినది. ప్రస్తుతము టి.జి.రాంప్రసాదు షెడ్యూలు దాఖలా ఆస్తిని రాయచూరు వాకార్ అహమ్మద్, తండ్రి : రాయచూర్ అబ్దుల్ రవూఫ్ గారికి విక్రయించుటకు అంగీకరించి వున్నారు. సదరు టి.జి.రాంప్రసాద్ మరియు అతని సోదరి శ్రీమతి నూకల గీతారాణీ లు యిద్దరూ విక్రయ రిజిష్టరు చేసి ఇవ్వగలరు. షెడ్యూలు ఆస్తిని సదరు టి.జి.రాంప్రసాద్ మరియు అతని సోదరి శ్రీమతి గీతారాణీలు విక్రయించుటకు ఎవరికి ఏమైనా అభ్యంతరము, ఆక్షేపణ వున్నచో ఈ ప్రకటన తేది నుండి వారము రోజుల లోపల తెలియజేయగలరు. తరువాత వచ్చు అభ్యంతరములు, ఆక్షేపణలు స్వీకరించబడవు.

**షెడ్యూలు :** కర్నూలు డి॥ ఆదవాని స॥డి॥ ఆదవాని మునిసిపాల్‌కు చేరిన కోర్టు గుడి వీధిలో ఆదవాని మునిసిపాల్ పాత 13-500 కొత్త హోలి 12-114 యీ ప్రకారము వార్డు డోర్ నెంబరు గల ఉ॥ ముఖంగా వాకిలి గల మేల్ మహాడి వుండి యింటికిన్ని యింటి ముందుండు అరుగులకున్న చేరి **చెక్కుబంది. తూర్పు :** టి.జి.లక్ష్మయ్య శెట్టి గారి ఇల్లు, **పడమర :** నారాయణచార్, పాడగల్లు గిరెప్ప వార్ల యిండ్లు, **ఉత్తరం :** రస్తా, **దక్షిణం:** సుబ్బారావు గారి ఇల్లు. ఈ మధ్యన గలదు. యిందుకు **కొలతలు :** తూ-ప : 30 అడుగులు, ఉ-ద : 30 అడుగులు యీ కొలతలు గలది దీని మొత్తం జాగా విస్తీర్ణం 100 చ.గ.లు కట్టడం 900 చ.అ.లు పైకప్పు ఆర్.సి.సి.కలిగి వున్నది. యీ ప్రకారము గల ఇల్లున్ను ఇందుకు గల అన్ని విధములైన హక్కులతో చేరి విక్రయం.

**ఇట్లు : పి.జయతీర్థ, అడ్వకేట్, ఆదోని.**

# వానా! నీ జాడ ఎక్కడ?

● ముందస్తుగా కురిసి, ఆ తర్వాత పత్తాలేని వానలు.. ● ఎండుతున్న పంటలు, రైతు ఆశలు ఆవిరి


బొజ్జనాయని పేట గ్రామంలో ఎండుముఖం పట్టిన వేరుశనగ

### గాలుల ప్రభావం

వర్షాలు లేకపోగా తీవ్రంగా గాలులు వీస్తుండటంతో మొక్కలు వాడిపోతున్నాయి. కంది మొక్కలు బెట్టకు గురై ఎదుగుదల లేకుండా ఆగిపోగా, ఇక పత్తి మొక్కలు రెండు ఆకుల వరకే వచ్చి ఆగిపోయాయి. మరో వారం రోజుల్లో వర్షం రాకపోతే పంటలు ఎండిపోయే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు.

మద్దికెర, జూలై 17 (ఆంధ్రజ్యోతి): వర్షం జాడ లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయి. దీంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. మండలంలోని పెరవలి, మద్దికె, ఎం.అగ్రహారం, బొమ్మనపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో మొత్తం 7,500 హెక్టార్లలో రైతులు సాగు చేశారు. 3వేల హెక్టార్లలో వేరుశనగ, 2వేల హెక్టార్లలో కంది, మరో 2వేల ఎకరాల్లో ఆముదం సాగు చేయగా.. 500 ఎకరాల్లో మిగిలిన ఇతర పంటలను సాగు చేశారు.

**ముంచిన ముందస్తు వర్షాలు..**

ఈ ఏడాది మే చివరి నెల రోహిణి కార్తెలో ముందస్తు వర్షాలు కురిశాయి. ఇంకేముంది ఏడాదంతా వర్షాలు కురుస్తాయన్న అంచనాతో రైతులు పంటలు సాగుచేశారు. తీరా నెల రోజుల నుంచి చినుకుజాడ లేకపోవడంతో పంటలన్నీ ఎండిపోతున్నాయి.

**ఎండు ముఖం పట్టాయి**



పంటలు ఎండుముఖం పట్టాయి ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలు వర్షాలు లేకపోవడంతో ఎండు ముఖం పట్టాయి. మరో వారంలో వర్షాలు రాకపోతే పూర్తిగా ఎండిపోయే అవకాశం ఉంది. - **కృష్ణా యాదవ్, రైతు**

**తేమ శాతం తగ్గింది.**



20 రోజులో ఎండ అధికంగా ఉండటం, గాలుల ప్రభావంతో తేమ శాతం తగ్గింది. దీంతో పంట ఎదుగుదల లేక వాడుముఖం పట్టాయి. కనీసం ఇప్పుడైనా వర్షం కురవకపోతే నష్టపోతాం. - **వీరేష్, రైతు, మద్దికెర**

## తొలి అడుగు విజయవంతం చేయాలి

● ఆలూరు నాయకులతో ఇన్‌చార్జి మంత్రి నిమ్మల


మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు

కర్నూలు అర్బన్, జూలై 17(ఆంధ్రజ్యోతి): ఆలూరు నియోజకవర్గంలో 'సుపరి పాలనలో తొలి అడుగు'ను విజయవంతం చేయాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు సూచించారు. గురువారం టీడీపీ జిల్లా కార్యాలయంలో అధ్యక్షుడు తిక్కారెడ్డి, ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్సీ బీటీ నాయుడు ఆధ్వర్యంలో నాయకులతో సమీక్ష నిర్వహించారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఇంటింటికి వెళ్లాలని, ప్రతి ఒక్కరిని కలవాలన్నారు. పరిశీలకుడు పూల నాగరాజు, ఇన్‌చార్జి వీరభద్రగౌడ్, వాల్మీకి కార్పొరేషన్ చైర్‌పర్సన్ కపట్రాళ్ల బొజ్జమ్మ, వైకుంఠం జ్యోతి, వైకుంఠం శివ ప్రసాద్, అశోక్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

## పానీపూరీ, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ల తనిఖీ


తనిఖీ చేస్తున్న హెల్త్ ఆఫీసర్

ఆదోని టౌన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పానీపూరీ, గోబీ మంచూరియా ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లను మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డా. సందీప్ గురువారం తనిఖీ చేశారు. ఆహార పదార్థాల నాణ్య తను పరిశీలించారు. చైనాసాల్ట్, రంగులను వినియోగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. వారం రోజులు తనిఖీచేసి జరిమానా విధిస్తామని తెలిపారు. తక్కువ మైక్రాన్ల ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకొని, వ్యాపారులపై జరిమానా విధించారు.

## మున్సిపల్ ఇంజనీర్‌గా సత్యనారాయణ



ఆదోని టౌన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ ఇంజనీర్‌గా సత్యనారాయణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఏఈగా, డీఈగా ఇక్కడే పనిచేసిన సత్యనారాయణ కర్నూలుకు బదిలీపై వెళ్లిన ఆయనను అధికారులు ఎంఈగా నియమించారు. అయితే అనారోగ్య కారణాలతో గురువారం బాధ్యతలు చేపట్టారు.

## కలసికట్టుగా పోరాడదాం

ఆదోని రూరల్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కలసికట్టుగా పోరాడాలని సాధికారిత పోరం ఉపాధ్యక్షుడు వెంకటేష్ పిలుపు నిచ్చారు. గురువారం మాట్లాడుతూ, ఈనెల 22న కర్నూలు జరిగే డీఈఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొనాలని కోరారు.

## స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయండి


ఆదోని రూరల్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని డణాపురం బస్టాండ్ వద్ద స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని టీడీపీ నాయకుడు, మాజీ సర్పంచ్ మల్లి కోరారు. గురువారం మాట్లాడుతూ వద్ద రద్దీ ఉంటుందని వాహనాలు వేగంగా రాకుండా చూడాలన్నారు.

## లింగాల వాగుకు వర్షపు నీరు


డ్యాంకు చేరిన వర్షపు నీరు

మద్దికెర, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బసినేపల్లి గ్రామం లింగాల వాగు డ్యాంకు వర్షపు నీరు చేరుంతోంది. దీంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తుగ్గలి మండలం పగిడిరాయి, పగిడిరాయి కొత్తూరు గ్రామాల్లో బుధవారం సాయంత్రం భారీ వర్షం కురియడంతో నీరు వస్తోంది. డ్యాం పరిధిలో దాదాపు 280 ఎకరాలు ఆయకట్టు ఉంది. నెల రోజుల నుంచి వర్షాలు లేక డ్యాంలో నీరు అడుగంటింది. అయితే వర్షపు నీటితో పంటల సాగుకు ఇబ్బంది ఉండదని సాగునీటి సంఘం అధ్యక్షుడు మునిరెడ్డి గురువారం తెలిపారు.

## తెరచుకోని సచివాలయం



తాళం వేసిన మారెళ్ల సచివాలయం

తుగ్గలి, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మారెళ్ల గ్రామ సచివాలయం ఎప్పుడూ తాళం వేసి వుంటుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. గురువారం ఉదయం 11 గంటలైనా సిబ్బంది రాకపోవడంతో వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు నిరాశతో వెనుదిరిగారు. ఉన్నతాధికారులు స్పందించి, చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ప్రభుత్వానికి, పార్టీకి పేరు తేవాలి

ఆదోని, జూలై17 (ఆంధ్రజ్యోతి): సహకార సంఘ అధ్యక్షుడిగా రైతులకు అందుబాటులో ఉండి రాష్ట్ర ప్రభుత్వాని పేరు తేవాలని టీడీపీ నాయకుడు ఉమాపతినాయుడు సూచించారు. గురువారం మదిర, పెద్దహరివాణం, పెద్దతుంబలం సహకార సంఘాల అధ్యక్షులు, డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. బసాపురం రామస్వామి, రంగస్వామి నాయుడు హాజరయ్యారు. పెద్దతుంబళం సహకార సంఘం అధ్యక్షుడిగా అన్వర్‌బాషా మదిర సంఘం అధ్యక్షుడిగా యం.దామోదర్‌చౌదరి, డైరెక్టర్లుగా ఇన్వీ ముగ్దాంబాషా, సంగిపోగుల లక్ష్మమ్మ, పెద్దహరివాణం అధ్యక్షుడిగా శేషిరెడ్డి, డైరెక్టర్లుగా సంతెకూడ్లూరు గోవిందప్ప, సయ్యద్‌బాషా, పెద్దతుంబలం సహకార సంఘం అధ్యక్షులుగా అన్వర్‌బాషా, డైరెక్టర్లుగా పాండవగల్లు బసన్న. జాలిమంచి శరణప్పలు ప్రమాణ స్వీకారం చేశారు


మదిర సంఘం చైర్మన్ డైరెక్టర్లతో ఉమాపతినాయుడు

**సమస్యల పరిష్కారమే ధ్యేయం**

ప్రజా సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ సీనియర్ నాయకుడు ఉమాపతినాయుడు పేర్కొన్నారు. గురువారం మండగిరి గ్రామ పంచాయతీలో ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. సీఎం చంద్రబాబు పింఛన్లు, తల్లికి వందనం, దాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చారన్నారు. రంగస్వామినాయుడు, చాగి మల్లికార్జునరెడ్డి, బసవరాజు, శ్రీనివాస్‌చౌదరి, అప్సర్‌బాషా, రామస్వామి, రంగన్న, నీలకంఠప్ప, సాధికాబేగం పాల్గొన్నారు.

## సహకార సంఘం అధ్యక్షుడిగా రమాకాంత్‌రెడ్డి


ప్రమాణ స్వీకారం చేస్తున్న బొమ్మన రమాకాంత్‌రెడ్డి

వెల్దుర్తి, జూలై 17(ఆంధ్రజ్యోతి): స్థానిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడిగా బొమ్మన రమాకాంత్‌రెడ్డి గురువారం ప్రమాణస్వీకారం చేశారు. సుబ్బరాయుడు, జ్ఞానేశ్వర్‌గౌడు, బోయనపల్లి కాంతారెడ్డి, కన్వీనర్ బలరాంగౌడ్ ఆధ్వర్యంలో సంతకం చేశారు. డైరెక్టర్లుగా కోదండపాణి, వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరించారు

## పరిశుభ్రంగా ఉంచుకోండి


స్థానికులతో మాట్లాడుతున్న డీఎల్‌డీవో

ఆదోని రూరల్, జూలై 17 ఆంధ్రజ్యోతి): ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డివిజనల్ అభివృద్ధి అధికారి బాలకృష్ణారెడ్డి తెలిపారు. గురువారం సచివాలయ సిబ్బందితో కలిసి ఆయన కడితోట గ్రామంలో పర్యటించారు. పలువురు అధికారులపై ఫిర్యాదు చేయడంతో విచారణ చేశారు. రోజూ చెత్తను సేకరించి, కాల్వలను, తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. అనంతరం జి.హొసళ్లి సచివాలయాన్ని పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు.

## 'విజిలెన్స్' తనిఖీలు


రికార్డులను పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

వెల్దుర్తి, జూలై 17(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాలను విజిలెన్స్ అధికారులు సుదర్శనరాజు, వెంకటప్రసాద్ గురువారం తనిఖీ చేశారు. రిజిస్టర్లు, స్టాకు, లైసెన్సులు, అనుమతి పత్రాలు, గోడౌన్లను పరిశీలించారు. వ్యత్యాసం ఉండడంతో 23 మెట్రిక్ టన్నుల ఎరువులను సీజ్ చేశారు. ఈపాస్‌తోనే క్రయవిక్రయాలు చేయాలని, ఎమ్మార్పీ కంటే అధికంగా విక్రయించినా, అనుమతిలేని ఎరువులు, పురుగుమందులు విత్తనాలను రైతులకు అమ్మినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. ఏడీఏ మోహన్ విజయ్‌కుమార్, ఏవో అక్బర్‌బాషా పాల్గొన్నారు.

## నైపుణ్యాలు పెంచుకోవాలి



విద్యార్థులకు మెడల్స్ ఇస్తున్న ప్రిన్సిపాల్ రాఘవరావు

ఆలూరు, జూలై 17(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు వృత్తి నైపుణ్యాలను పెంచుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాఘవరావు కోరారు. గురువారం ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం సందర్భంగా పోటీల్లో ప్రతిభ చూపిన వారికి మెడల్స్ ఇచ్చారు. చదువుతో పాటు క్రీడలు, డ్రాయింగ్‌పై ఆసక్తి ఉండాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ వీరేష్, ఐటీ ఒకేషనల్ అధ్యాపకులు ప్రకాష్, మంజుల, కల్పన, శంకరయ్య పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కరించాలి

● ఆస్పరిలో ఎమ్మెల్యే విరుపాక్షి రాస్తారోకో


ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న ఎమ్మెల్యే

ఆస్పరి, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండలం లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి డిమాండ్ చేశారు. గురువారం మండలకేంద్రం అంబే ద్కర్ సర్కిల్‌లో ప్రజలతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. కర్నూలు-బళ్లారి, పత్తికొండ- ఆదోని ప్రధాన రహదారి కావడంతో వాహ నాల రాకపోకలు స్తంభించాయి. ఆస్పరి మండలానికి తాగునీటి పథకాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జొహరా పురం వద్ద సమ్మర్‌స్టోరేజీ ట్యాంకు న్మిస్తే సమస్యను పరిష్కరించవచ్చన్నారు. వెంగ ళాయదొడ్డి, ముత్తుకూరు, చిన్నహోతూరు మైనర్ ఇరిగేషన్ ట్యాంకులకు హంద్రీనీవా నీటిని మళ్లించాలన్నారు. సమస్య పరిష్కరించకుంటే వైసీపీ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. కన్వీనర్ బసవరాజు, గోవర్ధన్, అశోక్‌నాయుడు, హరికష్ణ, పెద్దయ్య పాల్గొన్నారు.

## 'సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేయాలి'


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

మద్దికెర, జూలై 17 (ఆంధ్రజ్యోతి): చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేయాలని మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక డీపీఏపీ కమ్యూనిటీ హాల్‌లో మండల వైసీపీ అధ్యక్షుడు మల్లికార్జున అధ్యక్షతన 'బాబుష్యూరిటీ-మోసం గ్యారెంటీ విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. వైసీపీ నాయకులపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా తగ్గేది లేదన్నారు. మాజీ సీఎం జగన్ ప్రజల తరుపున పోరాడుతుంటే కూటమి నాయకులు విమర్శించడం సిగ్గు చేటన్నారు. జడ్పీటీసీ సభ్యుడు డి.మురళీధర్ రెడ్డి, ఎంపీపీ అనిత, సర్పంచ్ బండారు సుహాసిని, కొత్తపేట వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

## పేదరికాన్ని నిర్మూలించాలి

హాలహర్వి, జూలై 17(ఆంధ్రజ్యోతి): పేదరిక నిర్మూలకు కృషి చేయాలని ఎంపీడీవో వరలక్ష్మి సూచించారు. గురువారం బాపురం గ్రామంలో సర్పంచ్ భాగ్యలక్ష్మి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. పీ4 పథకం కింద బంగారు కుటుంబాలను ఎంపిక చేశామని, వారిని అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. ఉపాధి, ఉద్యోగం, భవితను తీర్చిదిద్దాలన్నారు. కార్యదర్శి నజీజ్‌అహ్మద్, మాజీ సర్పంచ్ నాగేంద్ర పాల్గొన్నారు.

## మరుగుదొడ్లకు తాళం


తాళం వేసిన జడ్పీ ఉన్నత పాఠశాల మరుగుదొడ్లు

హొళగుంద, జూలై 17 (ఆంధ్రజ్యోతి): స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల మరుగుదొడ్లకు తాళం వేయడంతో విద్యార్థినులు ఇబ్బంది పడుతున్నారు. పాఠశాలలో 1,873 మంది విద్యార్థులు చదువుతున్నారు. 2018లో కేంద్ర ప్రభుత్వం 12 మరుగుదొడ్లను నిర్మించింది. అయితే పాఠశాల నిర్వాహకులు తాళ వేశారు. హెచ్‌ఎం ఖాదీన్ సాబ్‌ను వివరణ కోరగా నీటి సౌకర్యం లేకపోవడంతో తాళం వేసినట్లు తెలిపారు.

# ముమ్మరంగా వరి నాట్లు

- నిండుగా ప్రవహిస్తున్న తుంగభద్ర
- నదీతీర గ్రామాల్లో 11వేల ఎకరాల్లో వరి నాట్లు
- ముందస్తు వానలతో రైతుల్లో సంతోషం


నదీతీరంలోని వరి పంట


నిండుగా ప్రవహిస్తున్న తుంగభద్ర నది


వరి నాటుతున్న రైతన్నలు

మంత్రాలయం, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం ముందస్తు వర్షాలు తుంగభద్రకు వరద నీరు రావడంతో ముమ్మరంగా వరినాట్లు వేసే పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు. తుంగభద్ర నదికి వరద నీరు పోటెత్తడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది నెల ముందుగానే వరినాట్లు పడటంతో వాతావరణం రైతులకు అనుకూలంగా మారింది. గత నెల రోజుల నుంచి తుంగభద్రకు వరద నీరు రావడంతో రైతులు దున్ని దుక్కులు చేసి నారుమళ్లు చేసుకుని వరినాట్లు దాదాపు 70 శాతం పూర్తి చేసుకున్నారు. నదీతీర గ్రామాలైన మంత్రాలయం, కోసిగి, కౌతాళం, నందవరం మండలాల్లో వరి పంటకు రైతులు అధికంగా మొగ్గు చూపుతున్నారు. వ్యవసాయాధికారులు సైతం వరినాట్లకు అనుకూలమైన మంచి వాతావరణం అని, ముందస్తుగా వరి నాట్లు పడటం అని, అక్టోబరు. నవంబరులో వరి కోతలకు రావడం రైతులకు కలిసి వస్తుందని ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు. దీంతో రైతులకు మద్దతు ధర అకాలవర్షాలు తప్పనున్నాయి.. మంత్రాలయంలో 2వేల ఎకరాలు, కోసిగిలో 2,500 ఎకరాలు, కౌతాళంలో 4,500 ఎకరాలు, నందవరం 2,500 ఎకరాల్లో వరి పంటను సాగు చేస్తున్నారు. ఈ ఏడాది వరి పంటకు ధరతో పాటు మంచి దిగుబడి సాధించడమే కాకుండా, రెండో పంటకు అనుకూలంగా మారనుంది.

### తుంగభద్ర కరుణించింది



ఈ ఏడాది తుంగభద్రమ్మ కరుణించింది. దీంతో 50 ఎకరాల్లో వరి పంటను సాగు చేస్తున్నా. ఇప్పటికే వరినాట్లు పూర్తయింది. గత ఏడాది వరికి గిట్టుబాటు ధర రాక ఇబ్బందులు పడ్డాము. ఈ ఏడాది తుంగభద్రకు వరద రావడంతో నెల ముందుగానే వరి నాట్లు వేయడం సంతోషంగా ఉంది. గిట్టుబాటు ధరతో పాటు రెండో పంట వేసుకునేందుకు అవకాశం కలిసొస్తుంది.

● విఠల్‌బాబు, రైతు, చెట్నహలి

### నెల ముందు నాటడం మంచిదే



మంత్రాలయం, ఎమ్మిగనూరు నియోజకవర్గాల్లో నదీతీర గ్రామాల్లో నెల రోజుల ముందస్తు వరినాట్లు వేయడం శుభపరిణామమని, ఇది రైతుకు ఎంతో తోడ్పాటు ఇస్తుంది. పంట కోతకు వచ్చే సమయానికి అకాల వర్షాల ముప్పు తప్పనుంది. సరైన వాతావరణంలో కోత ఉండటం, గిట్టుబాటు ధర కల్పించడం, రెండో పంట వేసుకోవడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. గత ఏడాది కంటే ఈ ఏడాది నెల రోజులు ముందుగానే వరినాట్లు వేయడం హర్షించదగ్గ విషయమే.

● జీర గణేష్, ఏవో, మంత్రాలయం

## ఆయకట్టుకు సాగునీరు

పెద్దకడబూరు, జూలై17(ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రతి ఆయకట్టు రైతుకు సాగునీరు అందిస్తామని టీడీపీ రాష్ట్ర రైతు సంఘం అధికార ప్రతినిధి రమాకాంతరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులోని ఎల్లెల్సీ కాలువ అలాగే మురవణి ఎల్లెల్సీ కాలువకు గంగా హారతిని ఇచ్చి చీరె, రవికె, పూలు, పండ్లను సమర్పించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మెన్ మీసేవా ఆంజనేయులు, ఎల్లెల్సీ జేసీ పరమేష్, ఏఈ రామాంజనేయులు, డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ కాశిం, నీటి సంఘం అధ్యక్షులు సత్యన్నగౌడ్, మల్లికార్జున, వీరేష్‌గౌడ్, నారాయణ, శివ, బొగ్గుల నరసన్న పాల్గొన్నారు.

## హామీలను నిలబెట్టుకున్న టీడీపీ ప్రభుత్వం


కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ యువ నాయకులు రాకేష్‌రెడ్డి, రాజారెడ్డి

కోసిగి, జూలై 17 (ఆంధ్రజ్యోతి): సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న ప్రభుత్వం కూటమిదే అని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి తనయుడు టీడీపీ యువ నాయకులు రాకేష్ రెడ్డి, రాజారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని జంపాపురం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్లబండ సహకార సంఘం చైర్మన్ నాడిగేని అయ్యన్న, మాజీ జడ్పీటీసీ తోవి రామకృష్ణ, నాడిగేని చిన్న తాయన్న, బసవరాజు, రంగారెడ్డి, బసప్ప, గుండేష్ర, ఈరయ్య, శివ, చిదానంద, అయ్యప్ప తదితరులు ఉన్నారు.

## యూరియాకు కొరత లేదు


గోనెగండ్ల రైతు సేవా కేంద్రంలో ఉన్న యూరియా

గోనెగండ్ల, జూలై 17(ఆంధ్రజ్యోతి): గోనెగండ్ల మండంలోని పలు గ్రామాలలోని రైతు సేవా కేంద్రాల్లో రైతులకు కావాల్సినంతగా యూరియా పుష్కలంగా ఉందని ఎమ్మిగనూరు ఏడీఏ మహమ్మద్ ఖాద్రీ, మండల వ్యవసాయశాఖ అధికారి హేమలత తెలిపారు. రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదన్నారు. యూరియా కావాల్సన రైతులు గ్రామాల్లోని రైతుసేవా కేంద్రాల దగ్గరకు వెళ్లి తీసుకోవాలని కోరారు. హెచ్ కైరవాడి సహకారం సంఘంలో 1500 బస్తాలు, గోనెగండ్లలోని పలు రైతు సేవాకేంద్రాలలో 2400 బస్తాలు యూరియా ఉందన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తులకు మెరుగైన సేవలు

మంత్రాలయం, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం ఆర్టీసీ బస్టాండులో భక్తులకు, ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందిస్తున్నామనీ ఎమ్మిగనూరు డిపో మేనేజర్ మద్దిలేటి నాయుడు అన్నారు. గురువారం మంత్రాలయంలో నూతనంగా నిర్మించిన వ్యక్తిగత మరుగుదొడ్లు, స్నానపుగదులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మద్దిలేటి నాయుడు మాట్లాడుతూ మంత్రాలయంలో వేలాది మంది భక్తులు రాకపోకలు సాగిస్తున్నారనీ వీటిని దృష్టిలో ఉంచుకుని విద్యుద్దీపాలు, కుర్చీలు, మరుగుదొడ్లు, స్నానపు గదులు, రంగులు, సీసీ రోడ్లు వంటి పనులు పూర్తి చేశామని తెలిపారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం, పరిశుభ్రత చర్యలు తీసుకున్నామన్నారు. బస్టాండులో తాగునీటితో పాటు పురుషులు, మహిళలకు వేరువేరేగా స్నానపు గదులు, టాయిలెట్లు ఏర్పాటు చేశామన్నారు. ఈ పరిశీలనలో కంట్రోలర్ భాస్కర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## సీజన్ వ్యాధుల నివారణపై అవగాహన కల్పించాలి

గోనెగండ్ల, జూలై 17(ఆంధ్రజ్యోతి):ప్రస్తుత వర్షాకాలం కావాడంతో సీజనల్ వ్యాధులు ప్రభలుతున్నాయని, నివారణపై ప్రజలకు అవగాహన కల్పించే బాధ్యత మీదేనని ఎంఎల్‌హెచ్‌పీలతో ఎంపీడీవో మణిమంజరి, డాక్టర్ రంగారవళి అన్నారు. గురువారం ఎంపీడీవో సమావేశ భవనం నందు ఎంఎల్‌హెచ్‌పీ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సీజన్‌లో అంటువ్యాధులు ఉంటాయని కాబట్టి ఎంఎల్‌హెచ్‌పీలు జాగ్రత్తగా ఉండాలని రోగులకు ప్రథమ చికిత్స అందించాలని మెరుగైన వైద్యం కోసం రెఫర్‌చేయాలన్నారు. మలేరియా, డెంగ్యూ రోగాలకు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటి పరసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## సకాలంలో యూరియా అందిస్తాం

మంత్రాలయం, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ సీజన్‌లో రైతులకు యూరియా కొరత లేకుండా సకాలంలో అవసరమైన యూరియాను రైతులకు అందిస్తున్నామని మండల వ్యవసాయాధికారి జీర గణేష్ అన్నారు. గురువారం మంత్రాలయం మాధవరం, సుంకేశ్వరి, బూదూరు, వగరూరు, సుంకేశ్వరి గ్రామాల్లో రైతులకు అవసరమైన ఎరువులను అందించామన్నారు. మండలంలో అన్ని గ్రామాలకు గురువారం పంపిణీ చేశామని, అవసరమైన రైతులు రైతు సేవా కేంద్రాలకు వెళ్లి ఎరువులు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈవో బసవరాజు, తిరుమల్ రెడ్డి, నాయకులు ముకురన్న, చంద్రశేఖర్ రెడ్డి, రామాంజనేయులు, రాగప్ప, భీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం విఫలం

ఎమ్మిగనూరు జూలై17(ఆంధ్రజ్యోతి): అవసరమైన యురియాను సరఫరా చేయటంలో ప్రభుత్వం విఫలమైందని ఐఎఫ్‌టీయు నాయకులు ఏసేపు, హనీఫ్‌లు అన్నారు. గురువారం సంఘం కార్యాలయంలో నాయకులు జయన్న అధ్యక్షతన సంఘం సమావేశం నిర్వహించారు. రైతులకు అవసరమైన యురియాను సరఫరా చేయలని కోరారు. సమావేశంలో నాయకులు కిష్టన్న, ఈరన్నలు పాల్గొన్నారు.

## ఒప్పందాలను వెంటనే అమలు చేయాలి

ఎమ్మిగనూరు జూలై17(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పారిశుద్య కార్మికులు గతంలో 17 రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం కార్మికులతో చేసుకున్న ఒప్పందాలను వెంటనే అమలు చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యునియన్(సీఐటీయు) అధ్యక్షకార్యదర్శులు ఇస్మాయిల్, నాగరాజులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పాత మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికులు ఆందోళన నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రాజామ్మద్, మునీంద్ర, నర్సోజి, వీరేష్, మల్లికార్జున, మహేంద్ర, మాబీ, శీను, లక్ష్మన్నలు పాల్గొన్నారు.

## నవరత్నాల రథంపై ఉత్సవమూర్తి


నవరత్నాల రథంపై విహరిస్తున్న ప్రహ్లాదరాయలు

మంత్రాలయం, జూలై 17(ఆంధ్రజ్యోతి): శ్రీమఠంలో ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయలు నవరత్నాల రథంపై విహరించారు. రాఘవేంద్రస్వామి సజీవ సమాది పొందిన గురువారం ఆషాడ సప్తమి శుభ దినాన్ని పురస్కరించుకుని మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో రాఘవ్రేంద్రస్వామి మూల బృందావనానికి విశేష పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణాలు, మంగళ వాయిద్యాల మధ్య నవరత్నాల బంగారు రథం పై ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయలను పీఠాధిపతి హారతులు ఇచ్చిన అనంతరం ఆలయ ప్రాంగణం చుట్టూ అంగరంగా వైభవంగా ఊరేగించారు.

**నదీ తీరంలో భక్తులకు భద్రత ఏర్పాట్లు పూర్తి:** పుణ్యస్నానాలు ఆచరించే భక్తులకు నదితీరంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే పనులు పూర్తి చేసినట్లు తహీసల్దార్ రమాదేవి తెలిపారు. గురువారం తుంగభద్ర నదితీరంలో భద్రతా ఏర్పాట్లు, పరిశుభ్రత, షవర్ల ఏర్పాటు ద్వారా భక్తులకు స్నానాలకు నీరు, బారికేడ్లు, మైకుల ద్వారా హెచ్చరికలు ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందం, పోలీసు సెక్యూరిటీ భద్రత, గజ ఈతగాళ్లు, పుట్టీలు వంటి ఏర్పాట్లు నది ఒడ్డున ఏర్పాటు చేశామన్నారు. పరిశీలనలో డిప్యూటీ తహసీల్దార్లు జీకే గురురాజరావు, సరస్వతి, జయరామిరెడ్డి, ఆర్ఐ జనార్ధన్‌రావు, భీమయ్య గ్రామ కార్యదర్శి ఉపేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి :**రాఘవేంద్రస్వామి 354వ సప్తరాత్రోత్సవాలు వచ్చే నెల 8 నుంచి 14 వరకు జరిగే ఉత్సవాలకు భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మఠం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు సూచించారు. గురువారం డార్మెంటరీ, పుష్కరిణి, మధ్వమార్గ కారిడార్ రంగులు వేసే పనులను పరిశీలించారు. ఆయనతో పాటు మఠం ఏఏవో మాధవశెట్టి, మేనేజర్లు ఎస్‌కే శ్రీనివాసరావు, సురేష్ కోనాపూర్‌లుతో కలిసి ఏర్పాట్లను సమీక్షించారు. ఈ పరిశీలనలో ఏఈ బద్రినాథ్, శ్రీహరి, అనంతపురాణిక్, పాల్గొన్నారు.

## బనవాసి భూముల సర్వే, హద్దుల ఏర్పాటు

ఎమ్మిగనూరు జూలై17(ఆంధ్రజ్యోతి): మండలపరిదిలోని బనవాసి బనవాసి పశుక్షేత్రం (ఘనీకృత వీర్య ఆబోతు కేంద్రం)పరిధిలో ఉన్న భూమును అధికారులు సర్వే చేపట్టారు. రెండు రోజులుగా బనవాసి గ్రామ పంచాయతి పరదిలో ఉన్న భూములను సర్వే చేసి సరిహద్దులు గుర్తించి బండరాళ్లు పాతారు. గురువారం సైతం నక్కలమిట్ట గ్రామ ప్రాంతంలో భూముల సర్వేను పూర్తి చేశారు. ఇప్పటికి బనవాసి పరిదిలో భూముల సర్వే పూర్తయిందని కోటేకల్ గ్రామ పరిదలో భూములను సర్వే చేయల్సి ఉందని ఎఫ్ఎస్‌బీఎస్ ఏఓ విజయకుమార్ తెలిపారు. కాగా గత కోనేళ్లుగా పశుక్షేత్రం భూములను సమీపంలోని గ్రామాలకు చెందిన కొంత మంది అక్రమంగా, పశుక్షేత్రం అధికారుల అనుమతులు లేకుండా అధికార పార్టీ నాయకుల అండదండలతో అక్రమంగా సాగుచేస్తున్నారు. దీంతో కొంతమంది ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయటంతో పాటు జరుగుతున్న అక్రమణలపై పత్రికలు వెలుగులోకి తీసుకురావటంతో ఎట్టకేలకు సంబంధిత అధికారులు స్పందించి భూముల సర్వేను చేపట్టారు.

## దుకాణాల తనిఖీ


జరిమానా రసీదులు ఇస్తున్న ఎస్ఐ

నందవరం, జూలై 17(ఆంధ్రజ్యోతి): మండల పరిదిలోని ముగతి గ్రామంలో పాఠశాలల పక్కల దుకాణాల్లో సిగరెట్లు, గుట్కాలు అమ్మితే కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ కేశవ తెలిపారు. గురువారం గ్రామంలో పాఠశాల పక్కన దుకాణాలు నిర్వహి స్తున్న వారి అంగళ్లలో తనిఖీలు చేపట్టారు. అనంతరం వారి దుకాణాల్లో గుట్కా, సిగరేట్లు, బీడిలు స్వాదీనం చేసుకున్నారు. నాలుగు దుకాణాల్లో తనిఖీ చేసి జరిమాన విధించారు. తనీఖీల్లో హెడ్ కానిస్టేబుల్ కొదండరామిరెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.

## సమస్యలను వెంటనే పరిష్కరించాలి

గోనెగండ్ల, జూలై 17(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం వెంటనే డప్పు కళాకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపీ డప్పుకళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ ఆనంద్‌బాబు డిమాండ్ చేశారు. గురువారం గోనెగండ్ల ఎంపీడీవో కార్యాలయం ఎదుట అరగంట పాటు ధర్నా నిర్వహించారు. అంతకు ముందు గ్రామంలో డప్పుకళాకారులు ర్యాలీ నిర్వహించారు. డప్పు కళాకారులకు ప్రమాదభీమా కల్పించాలని, బస్సు, రైల్లో 25 శాతం రాయితీ కల్పించాలని కోరారు. మూడు సెంట్ల స్థలంతో పాటు ఇంటిని నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవో మణిమజరికి వినతి పత్రం అందజేశారు.

# ముఖ్యమంత్రి దృష్టికి సమస్యలు

- ఓర్వకల్లు ఎయిర్‌పోర్టులో చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే, నాయకులు


సీఎంతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి


ముఖ్యమంత్రితో మంత్రాలయం ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి

ఎమ్మిగనూరు జూలై17(ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లా పర్యటనకు వచ్చిన సీఎం చంద్రబాబు నాయుడుని ఓర్వకల్లు ఏయిర్ పోర్టులో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి కలిశారు. నంద్యాల జిల్లా మల్యాల నుంచి హంద్రీనీవాకు నీటిని విడుదల చేసేందుకు ఉమ్మడి కర్నూలు జిల్లాకు సీఎం వచ్చారు. దీంతో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డితో పాటు పలువురు ముఖ్యనాయకులు ఓర్వకల్లు ఏయిర్ పోర్టులో సీఎంకు స్వాగతం పలికారు. అలాగే నియోజకవర్గం గురించి ఎమ్మెల్యే వివరించారు.

**● ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన ఎమ్మెల్యే బీవీ :** కర్నూలులోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న ఎమ్మిగనూరుకు చెందిన పలువురిని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి పరామర్శించారు. ఆనారోగ్యంతో బాదపడుతు గోనేగండ్ల మండలం కులుమాల గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త రంగస్వామిని, మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నందవరం మండలం పెద్దకొత్తిలి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు సత్యారెడ్డి తల్లిని, కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గోనేగండ్ల మాజీ సర్పంచ్ రంగమునిని ఎమ్మెల్యే పరామర్శించి ఆరోగ్య పరస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిచారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ యార్డు చైర్మన్ మల్లయ్య, కురువ నాయకులు కాశీం వలి, గోపాల్, వెంకటేశులు, తిరుపతయ్య నాయుడు, నరసింహులు ఉన్నారు.

**మరమ్మతులకు నిధులు ఇవ్వండి**

**మంత్రాలయం :** మంత్రాలయం నియోజకవర్గంలో దాదాపు 2వేల ఎకరాలకు సాగునీరు అందించే గురు రాఘవేంద్ర పంప్‌హౌస్‌ల మరమ్మతులకు నిధులు ఇచ్చి రైతులను ఆదుకోవాలని మంత్రాలయం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి సీఎం చంద్రబాబు నాయుడును కోరారు. గురువారం నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలో మల్యాల ఎత్తిపోతల పథకం నీటిని విడుదల చేసేందుకు వచ్చిన సీఎం చంద్రబాబును కలిసి మంత్రాలయం నియోజకవర్గంలోని పలు సమస్యలను వివరించారు.

**దొంగలకు వచ్చేది లక్ష.. ప్రభుత్వానికి నష్టం పది కోట్లు..**

సమాచారం మేరకు చోరీ అయిన సామాగ్రిని దుండగులు లక్ష రూపాయలకు అమ్ముకున్నా.. ప్రభుత్వానికి మాత్రం దాదాపు పది కోట్లమేర నష్టం వాటిల్లిందని విశ్వసనీయ వర్గాల సమాచారం.. ఈ సమస్యను ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి సీఎం దృష్టికి తీసుకెళ్లి రైతుల సమస్యలు వివరించి.. మరమ్మతుల కోసం నిధులు కేటాయంచమని కోరారు.. అదే విదంగా ఆర్డీఎస్ కుడి కాలువ పనులకు శ్రీకారం చుట్టాలని కోరారు. ఇందుకు సీఎం చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించి పంప్‌హౌస్‌లను మరమ్మతులు చేసేందుకు బాధ్యత తీసుకుంటామనీ హామీ ఇచ్చారనీ రాఘవేంద్రరెడ్డి తెలిపారు.

## ఎమ్మిగనూరు డిపో నూతన కమిటీ ఎన్నిక

ఎమ్మిగనూరు జూలై17(ఆంధ్రజ్యోతి): ఏపీపీటీడీ నేషనల్ మజ్దూర్ యునిటి అసోషియేషన్ ఎమ్మిగనూరు డిపో నూతన కమిటిని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం పట్టణంలోని రాజేశ్వరి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి అథిదులుగా సంఘం రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి, జోనల్ కార్యదర్శి చెన్నారెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి సత్యనారాయణ, రీజనల్ అధ్యక్షులు ఎన్ఆర్ నాయుడులు హాజరయ్యారు. వీరి ఆద్వర్యంలో ఎమ్మిగనూరు డిపో నూతన కమిటి ఎన్నుకున్నారు. డిపో గౌరవాధ్యక్షులుగా పాలకుర్తి తిక్కారెడ్డి, ముఖ్యసలహాదారుడుగా వైఆర్ చంద్ర, డిపో అధ్యక్షులుగా ఎస్ఎం రఫీక్, వర్కింగ్ ప్రసిడెంట్‌గా గంగన్న, డిపో సెక్రటరిగా కండెక్టర్ ముస్తాక్ అహ్మద్, గ్యారేజి అధ్యక్షులుగా హెల్పర్ డీఎస్ఎస్ వలి, గ్యారెజి కార్యదర్శిగా కేవీ భాస్కర్‌లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కార్యక్రమంలో రిజినల్ కార్యదర్శి పీఎండీ ఇస్మాయిల్, స్థానికి డిపో నాయకులు పాల్గొన్నారు.

## మోసాలను గుర్తించే సమయం దగ్గరలో ఉంది

గోనెగండ్ల, జూలై 17(ఆంధ్రజ్యోతి): టీడీపీ ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నేటికి అమలు చేయడం లేదు టీడీపీ చేసిన మోసాలను ప్రజలు గుర్తిస్తున్నారని ఇక ఆ పార్టీ కి మనుగడ కష్టం అని వైసీపీ రాష్ట్ర బిజినెస్ విగ్ ప్రధాన కార్యదర్శి ప్రమోద్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మండల వైసీపీ కన్వీనర్ కృష్ణారెడ్డి, రాష్ట్ర సాంస్కృతికి విభాగం కార్యదర్శి కాశీవిశ్వనాథరెడ్డి అన్నారు. మండల కేంద్రమైన గోనెగండ్లలో గురువారం వైసీపీ పార్టీ కార్యాలయం నందు కార్యకర్తల సమావేశం నిర్వహించారు. . ఈ సమావేశంకు మండల కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు హజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మన్సూర్, దొరబాబు, చికెన్‌రాజ, పుట్టపాశం నాగన్న, గంగాధర్, మత్స్యవల్లబుడు, ఉరుకుందరెడ్డి, నద్దిముల్లా, మాబువలి, రంగారెడ్డి, రాముడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పచ్చి మిర్చి ధర భలే కారం

గోనెగండ్ల, జూలై 17(ఆంధ్రజ్యోతి): పచ్చి మిర్చి ధర ఊహకందని విధంగా అమాంతంగా పెరిగిపోవడంతో వినియోగ దారులు ఇబ్బందులు పడుతున్నారు. గత నాలుగైదు రోజులలోనే ధర కాస్తా ఆకాశాన్ని అంటింది. గత నాలుగు రోజుల క్రితం మార్కెట్ లో కేజీ పచ్చి మిర్చి రూ. 40 నుంచి రూ. 55 లోపు ఉండేంది. అయితే నాలుగైదు రోజులలోనే కిలో మిర్చి రూ. 120 కి చేరింది. దీంతో కూరగాయాల వ్యాపారులు, ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. ఇంత ధర ఏలా అమ్మాలని చిరు వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. అయితే ఈ ఏడాది గోనెగండ్ల, నందవరం, ఎమ్మిగనూరు ప్రాంతాలలో మిర్చి పంటను ఎక్కువగ సాగు చేయలేదు. దాదాపు 2000 ఎకరాలను మించి సాగు చేయలేదని తెలుస్తుంది. దీంతో దిగుబడి దగ్గడం సాగు విస్తీర్ణత దగ్గడ కారణంగా పచ్చి మిర్చి ధర విపరీతంగా పెరిగినట్లు తెలుస్తుంది. వ్యవసాయ మార్కెట్ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకొని మిర్చి ధరను తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## జిల్లా సదస్సును జయప్రదం చేయండి

ఎమ్మిగనూరు జూలై17(ఆంధ్రజ్యోతి): కారంచేడు హత్యాకాండకు 40 ఏళ్లు అయిన సందర్భంగా ఈనెల 19న ఎమ్మిగనూరు పట్టణంలోని కుర్ని కమ్యునిటీ హాల్‌లో సదస్సు నిర్వహిస్తున్నట్లు సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసి డివిజన్ నాయకులు రాజు, ఐఎఫ్‌టీయు జిల్లా అధ్యక్షులు ప్రసాద్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1985 జూలై 17న కారంచేడులో దళితులపై సామూహిక హత్యకాండకు పాల్పడ్డారన్నారు. గురువారం సంఘం కార్యాలయంలో సదస్సుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.. కార్యక్రమంలో నాయకులు వెంకప్ప, పీడీఎస్‌యు జిల్లా అధ్యక్షులు మహేంద్ర, ప్రతాప్, కిరణ్, పకిర్‌సాబ్, ఏసేపులు పాల్గొన్నారు.

# మాకు బస్సు వచ్చిందోచ్..

● ఆర్టీసీ బస్సు సర్వీసు పునరుద్ధరణతో విద్యార్థుల హర్షం ● ఆంధ్రజ్యోతికి కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు, గ్రామ ప్రజలు




కోసిగి, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రజ్యోతి కథనంతో పెద్దభోంపల్లి బస్సును పునరుద్ధరించడంతో చిన్నభోంపల్లి, పెద్దభోంపల్లి గ్రామాల విద్యార్థులు, ఆయా గ్రామాల ప్రజలు ఆంధ్రజ్యోతికి కృతజ్ఞతలు తెలిపారు. గురువారం పెద్దభోంపల్లి బస్సు రద్దు కావడంతో సుమారు 80 మంది విద్యార్థులు కోసిగి ఆర్టీసీ బస్టాండులో దిగాలుగా ఉండటంతో వారి సమస్యను తెలుసుకుని ఆంధ్రజ్యోతి ప్రతినిధి ఆదోని డిపో మేనేజర్ రఫీక్ దృష్టికి తీసుకెళ్లగా నిర్లక్ష్యంగా సమధానం చెప్పారు. గురువారం విద్యార్థులకు బస్సు లేకపోవడంతో ఆటోలను ఆశ్రయించి రాత్రివేళ ఇళ్లకు చేరారు. అయితే గురువారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో మా ఊరికి ఎలా వెళ్లాలి.. కోసిగి ఆర్టీసీ బస్టాండులో విద్యార్థుల నిరసన అను కథనానికి ఏపీఎస్‌ఆర్‌టీసీ కడప జోనల్ చైర్మన్ పూల నాగరాజు స్పందించి గురువారం యథావిధిగా పెద్దభోంపల్లి ఆర్టీసీ బస్సును పునరుద్ధరించారు. ఆదోని ఆర్టీసీ డీఎంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పిస్తున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు విరుద్ధంగా ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం మంచిది కాదని, విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయ ం అని అన్నారు. ఆంధ్రజ్యోతి కథనం ద్వారా గ్రామానికి బస్సు రావడంతో విద్యార్థులు, గ్రామస్థులు ఆంధ్రజ్యోతికి కృతజ్ఞతలు తెలిపారు.